

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 9 | నవంబర్ | 2025 | పేజీలు : 17






కాంట్రాక్టర్లకు డబ్బులు ఇచ్చి కాలేజి యాజమాన్యాలను బెదిరిస్తారా

ఎంజిఎంలో సూది ఉంటే దూది లేదు దూది ఉంటే సూది లేదు

ఉచితంగా అందించే బేసిక్ మందులు కూడా లేవు

ఇద్దరు మహిళా మంత్రులున్న హాస్పిటల్‌లో మహిళలకు ఇబ్బందులు తప్పడం లేదు

మంత్రులు సీతక్క, సురేఖక్క సీకేఎం, ఎంజిఎం ను విజిట్ చేయాలి

సమస్యల వద్దకే జాగృతి వెళ్తుంది

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

## వీధి రౌడీలు కూడా సిగ్గు పడేలా

# సీఎం రేవంత్ రెడ్డి మాటలు

**సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్ , నవంబర్ 8, మేజర్ న్యూస్:** వీధి రౌడీలు కూడా సిగ్గు పడేలా సీఎం మాట్లాడుతున్నారని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట కవిత అన్నారు. తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వరంగల్, హనుమకొండ జిల్లాలో కవిత పర్యటించారు. ఫీజు రియింబర్స్ మెంట్ రాక ఇబ్బందులు పడుతున్నామని చెప్పారని ఈ విషయానికి సంబంధించి కౌన్సిల్ లో గట్టిగా మాట్లాడితే సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని తెలిపారు. పాత బకాయిలతో పాటు ఈ ఏడాది బకాయిలు కూడా చెల్లిస్తామని చెప్పారని పేర్కొన్నారు. కానీ సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో వీధి రౌడీలు కూడా సిగ్గు పడే విధంగా మాట్లాడినట్లు చెప్పారు. కాలేజీల యాజమాన్యాల తోలు, తాట తీస్తారట ఎందుకు తోలు తీస్తారని ప్రశ్నించారు. మాట తప్పింది మీరు అందుకే వాళ్ళ కాలేజీలు బంద్ చేశారని తెలిపారు. కాంట్రాక్టర్ల కు డబ్బులు ఇచ్చి కాలేజి యాజమాన్యాలను బెదిరిస్తారా అని ప్రశ్నించారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి మిగతా 2లో..

---

## భక్తులతో కిటకిటలాడిన కాళేశ్వర క్షేత్రం

సంకటహర చతుర్థి సందర్భంగా అనుబంధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు

5 లో





## ఆ ఊళ్లో పండుగే పండుగ..!

రెండు వేల నాటు కోళ్ల ప్రత్యక్షం..!

ఇంద్రానగర్ దగ్గర నాటు కోళ్ల కలకలం

2 లో

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిధులు గోల్ మాల్

రూ 3 లక్షల 8 వేలు హాంఫట్....?

కార్యాలయ నిర్వహణ ఖర్చు పేరుతో నిధులు మాయం



2 లో

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిధులు గోల్ మాల్

కాటారం, నవంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల ప్రజా పరిషత్ లో సుమారు మూడు లక్షల నిధులు గోల్ మాల్ జరిగినట్లు ఆరోపణలు వెళ్ళు వెతుకుతున్నాయి . కార్యాలయ నిర్వహణ ఖర్చుల పేరట కార్యాలయంలో పనిచేస్తున్న ఉన్నత ఉద్యోగి, క్రింది స్థాయి ఉద్యోగి ప్రభుత్వ నిధులను గోల్ మాల్ చేసినట్లు వినికిడి. కార్యాలయ ఖర్చులో పెట్టకుండానే కొన్ని ఫేక్ బిల్లులు పెట్టి సుమారు రూ.3 లక్షల 8 వేలు కాజేశారు ? పర్సంటేజ్ లో వ్యత్యాసంలో తేడాలు రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. సదరు కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగి సొంత డబ్బులతో రెండున్నర సంవత్సరాల కాలం పాటు కార్యాలయ నిర్వహణ చేశారు. ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు మంజూరు కాకపోవడంతో ఆ ఉద్యోగి తన స్వంత పైసలను కార్యాలయ నిర్వహణ కు ఉపయోగించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్రంలోని అన్ని కార్యాలయాలకు పెండింగ్ ఉన్న బిల్లులను మంజూరు చేసింది. దీనిని అదునుగా భావించిన సదరు మండల స్థాయి అధికారి, తోటి ఉద్యోగి చేతివాటం ప్రదర్శించారు. రెండు సంవత్సరాల కు గాను సుమారు 3 లక్షల 8 వేల వరకు బిల్లులను పొందేందుకు రూపకల్పన చేసుకున్నారు.దీపం ఉండగానే ఇల్లు చక్కబెట్టేందుకు అందిన కాడికి దండుకునే ప్రయత్నాల్లో ఆ ఉన్నత అధికారి ఉన్నట్లు సమాచారం. గతంలో కూడా పలు మండలాల్లో అధికారికి అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటి అవినీతి అధికారులు అభివృద్ధి ఏం చేస్తారు. మండల పరిషత్ నిధులపై పూర్తి విచారణ చేసి సంబంధిత అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఆ ఊళ్లో పండుగే పండుగ..!



భీమదేవరపల్లి, నవంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలంలోని ఇంద్రానగర్ సమీపంలో శనివారం నాటు కోళ్ల హడావుడితో గ్రామం మొత్తం సందడిగా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు సిద్దిపేట–ఎల్కతుర్తి రహదారీపై రెండు వేలకుపైగా నాటు కోళ్లు వదిలేయడంతో ఆ పరిసరాల్లో చిన్నపాటి పండుగ వాతావరణం నెలకొంది. రోడ్డుపక్కన కోళ్లు తిరుగుతుండడాన్ని చూసి గ్రామస్తులు పరుగెత్తి వెళ్లి తమ ఇళ్లకు తీసుకెళ్లి సంబరాలు చేసుకున్నారు. గంటల వ్యవధిలోనే పూర్తిగా కోళ్ల చప్పుళ్లతో ఊరు కిక్కిరిసిపోయింది. కొంతమంది కుటుంబాలు వెంటనే నాటు కోడి వంటకాలు చేసుకుని సంతోషంగా విందు చేసుకున్నాయి. సోషల్ మీడియాలో ఈ సంఘటన హల్చల్ సృష్టిస్తూ కోళ్ల వర్షం కురిసింది, లక్కీ ఛాన్స్! అంటూ వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉండగా, కొన్ని వర్గాల్లో కోళ్లలో వ్యాధి ఉందనే వదంతులు చక్కర్లు కొడుతుండగా, ఎల్కతుర్తి పశు వైద్యాధికారిని దీపిక వాటిని ఖండించారు. కోళ్లలో ఎలాంటి వైరస్ లక్షణాలు లేవని, సాంపిల్స్ను వరంగల్ ల్యాబ్కు పంపి పరీక్షించగా ఆరోగ్యంగా ఉన్నాయని వెల్లడించారు. సంఘటనపై పోలీసులు విచారణ ప్రారంభించి, కోళ్ల వెనుక ఉన్న మిస్టరీని తేల్చేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.

# వీధి రౌడీలు కూడా సిగ్గు పడేలా సీఎం రేవంత్ రెడ్డి మాటలు

మొదటి పేజీ తరువాయి..

ప్రభుత్వం ప్రభుత్వ కాలేజీలను మన ప్రాంతంలో పెట్టకపోతే వారే ఆ బాధ్యత తీసుకున్నారని తెలిపారు. లోన్లు తీసుకొని పైసా పైసా కూడా బెట్టి డిగ్రి , ఇంజనీరింగ్ కాలేజ్ లు ఏర్పాటు చేశారని అన్నారు. తెలంగాణ విద్యార్థలకు విద్య అందించినందుకు వారి తాటా తీస్తారా అని అన్నారు. ఇచ్చిన మాట తప్పినందుకే కాదా వాళ్లు కాలేజీలు బంద్ చేశారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్ల కు డబ్బులు ఇస్తారు కాని కాలేజీ యాజమాన్యాలకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. పైగా కాలేజి వాళ్ల మీద వీరంగం ప్రదర్శించారని అన్నారు. 18 వందల కాలేజ్ లు ఉంటే 2 కాలేజ్ ల పేర్లు చెప్పారన్నారు. కానీ మిగితా వారంతా ఏం చేశారు అక్కడి విద్యార్థులకు ఎందుకు అన్యాయం చేస్తారని అన్నారు. విద్యార్థులు నష్టపోకుండా వారికి చదువు చెప్పాలని కాలేజ్ యాజమాన్యాలను కోరారు. పిల్లల మీద వివక్ష వద్దని విజ్ఞపి చేస్తున్నా అవసరమైతే మీ తరుపున మేము పోరాటం చేస్తామన్నారు. రెండు రోజుల పాటు హనుమకొండ, వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్నట్లు తెలిపారు. మొతం 5 నియోజకవర్గాల్లో పర్యాటించి ఇక్కడి సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి ప్రభుత్వం పై ఒత్తిడి పెంచుతామన్నారు. మరోసారి సీఎం రేవంత్ రెడ్డి వీధి రౌడీ భాషను మార్చుకోవాలని సూచిస్తున్నట్లు తెలిపారు.

### వరద బాధితులను పరామర్శించిన కవిత...

వరద బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. అనంతరం కవిత మాట్లాడుతూ సమస్యల వద్దకే జాగృతి వెళ్లుతుందని ప్రజలకు అండగా ఉంటుందని చెప్పారు. వరంగల్ లోని సమ్మయ్య నగర్ సహా చుట్టు పక్కల ప్రాంతాల్లో మునిగిన ఇళ్ల ను పరిశీలించినట్లు తెలిపారు. 15 రోజుల క్రితం సీఎం ఇక్కడికి వచ్చి ప్రజలకు చాలా హామిలు ఇచ్చారని కానీ ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా





నెరవేర్చలేదని అన్నారు. సీఎం మాట అంటే అది జీవో తో సమానమని ఆయనే అన్నాడని మరి సీఎం మాట ఎందుకు అమలు కాలే దని కలెక్టర్ ను ప్రశ్నిస్తున్నామన్నారు. ప్రజలకు కలెక్టర్ తక్షణ సాయం ఎందుకు చేయలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనైనా తెలంగాణ లోనైనా ఏదైనా విపత్తు వస్తే గతంలో తక్షణ సాయం అందించే వాళ్లు పిడుగు పడినా సరే వారికి ఒక 5 వేలు అందిస్తారు అలాంటిది వరంగల్ లో 150 ఇళ్లు కొట్టుకుపోతే నయా పైసా సాయం చేయలేదని తెలిపారు. ఇది దారుణం ప్రభుత్వం సిగ్గు తో తలదించుకోవాలన్నారు. వెంటనే ఇక్కడి ప్రజలకు సాయం అందించాలని డిమాండ్ చేశారు. లోతట్టు ప్రాంతంలో 25 ఏళ్లుగా గుడిసెలు వేసుకున్న వారికి పక్కా ఇళ్లను మంజూరు చేయాల న్నారు. ఇది ప్రకృతి విపత్తు కాదు కాంగ్రెస్ తెచ్చిన విపత్తు అన్నారు. ఆమె వెంట నేతలు పాల్గొన్నారు.

### సూది ఉంటే దూది లేదు ....

సూది ఉంటే దూది లేదు ....దూది ఉంటే సూది లేదన్నట్లుగా ఎంజిఎం ఉందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉచితంగా అందించే బేసిక్ మందులు కూడా లేవని తెలిపారు. వరంగల్ జిల్లా నుండి ఇద్దరు , ముగ్గురు మంత్రులున్న ఫలితం లేదన్నారు. ఎంజిఎం లో టెస్టులు చేసేందుకు కావాల్సిన కెమికల్స్ కూడా లేవని చెప్పారు. ఇద్దరు మహిళా మంత్రులున్న సరే హాస్పిటల్ లో మహిళలకు ఇబ్బందులు తప్పటం లేదన్నారు. బెడ్ కు ఇద్దరు పేషెంట్లు ఉన్న పరిస్థితి ఉందని ప్రభుత్వ డాక్టర్లు, నర్సులకు చేతులెత్తి నమస్కరిస్తున్నా సౌకర్యాలు లేకున్నా ఒత్తిడి ఉన్న సరే పేషెంట్ల ను బయటకు పంపించకుండా వైద్యం చేయాలన్నారు. ఇద్దరు మహిళా మంత్రులు ఉంటే ఏం లాభం సీకేఎం , ఎంజిఎం ను విజిట్ చేయాలన్నారు.

# ఎమ్మెల్యే నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజు , చైర్మన్ జంగా

హనుమకొండ, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు లక్ష్యంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి





జన్మదినాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తెలంగాణ రాష్ట్ర ఆయిల్ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి స్థానిక నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి వేడుక ఘనంగా నిర్వహించారు. తొలుత కళాకారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేస్తూ ఆయన నాయకత్వాన్ని ప్రశంసించే ప్రత్యేక పాటలు పాడి ఆకట్టుకున్నారు.నఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి మార్గంలో ముందుకు



సాగుతుందన్నారు. ప్రజల మనసుల్లో నిలిచిపోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలతో రాష్ట్రాన్ని కొత్త దిశగా తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు. ఆయన ఆశీస్సులతో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో వెంగళరావు నగర్ డివిజన్కు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేటలో కల్వకుంట్ల కవిత జనంబాట

**ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల కోసమే జనంబాట**

**మాదన్నపేట లోని వట్టి వాగు వద్ద లో లెవెల్ వంతెన నిర్మించాలి**

**అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి**

నర్సంపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో తెలంగాణలో జరుగుతున్న జనంబాట కార్యక్రమం నేడు నర్సంపేటకు చేరుకుంది.నర్సంపేట పట్టణం,మండలం లోని మాదన్నపేట చెరువు కట్టను తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా కట్టపై ఉన్న రామలింగేశ్వర స్వామి ఆలయంలో కవిత ప్రత్యేక పూజలు చేసి రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణ జాగృతి





ఆధ్వర్యంలో జనంబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కవిత తెలిపారు. ఇందులో భాగంగానే వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణ శివారు మాదన్నపేట చెరువును సందర్శించినట్లు తెలిపారు. మాదన్నపేట లోని వట్టి వాగుపై లో లెవెల్ వంతెన నిర్మించాలని కవిత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. నర్సంపేట నుండి నల్లవెల్లి వెళ్లే రహదారి గుంతలు పడి అధ్వాన పరిస్థితిలో ఉందని ఆ రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేయాలని ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వని డిమాండ్ చేశారు.





## వరద బాధితులకు నిత్యావసరాలు అందజేత



హనుమకొండ టౌన్, నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల భారీ వర్షాల వల్ల ఏర్పడిన వరదల కారణంగా గోపాలపురం, సమ్మయ్య నగర్, ఇంజనీర్స్ కాలనీ లోని లోతట్టు ప్రాంతాల్లో నివాసాలు కోల్పోయి రోడ్డున పడ్డ నిరుపేద కుటుంబాలకు తన వంతు సాయంగా సామాజిక బాధ్యత తో సాగంటీస్ ఆరట్స్ అకాడమీ అండ్ హెల్పింగ్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ మంజుల సాగంటి శనివారం నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చీరలు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. సుమా 50 కుటుంబాలకు ఆమె సహాయం అందించి తనకు తోచినంతలో సాయం చేస్తున్నానని, తన పనిలో ఆత్మీయులు కూడా అందించారని ఏది సహాయం అందించిన వారికి కృతజ్ఞతలు తెలుపుతూ.వరదల కారణంగా నిరాశ్రయులు ఐన వారి పరిస్థితి దుర్భరంగా ఉందని దయగుణం ఉన్న వారు వారికి తోచిన విధంగా సాయం అందించాలని కోరారు.

## ముగిసిన జోనల్ స్థాయి క్రీడా పోటీలు

**క్రీడా స్ఫూర్తిని చాటుకున్న విద్యార్థులు**

**విజేతలకు బహుమతులను ప్రధానం**

రాయపర్తి, నవంబర్ 8(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 జోనల్ క్రీడా పోటీలు శనివారం కోలాహలంగా ముగిసాయి.చివరి రోజు క్రీడా పోటీలు ఉత్సాహంగా జరిగాయి. క్రీడా పోటీలో గెలుపొందిన విద్యార్థులకు రాయపర్తి పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ సరిత తో పాటు వరంగల్ హనుమకొండ జిల్లాలకు చెందిన పాఠశాలల ప్రిన్సిపాల్స్ విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. భాగంగా అండర్ 14 అథ్లెటిక్స్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ తొర్రూర్ సంకీర్తన, అండర్17 చందన శ్రీ మడికొండ , అండర్ 19 అశ్విని మహబూబాబాద్ 2 గెలుపొందారు. అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ లో అండర్ 14 తొర్రూర్, అండర్ 17 మడికొండ, అండర్ 19 మడికొండ పాఠశాలలు అథ్లెటిక్ ఓరల్ ఛాంపియన్షిప్ అయ్యారు. గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్ 14 రాయపర్తి,అండర్ 17 పరకాల అండర్ 19 రాయపర్తి గేమ్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచారు. గేమ్స్ అండ్ అథ్లెటిక్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్ గా అండర్ 17 మడికొండ అండర్ 19 రాయపర్తి పాఠశాలలు విజేతలుగా నిలిచారు. అథ్లెటిక్ అండ్ గేమ్స్ అండర్ 14,17 అండ్ 19 ఓరల్ ఛాంపియన్షిప్



రాయపర్తి గెలుపొందింది. కోకో కబడ్డీ చెస్ క్యారమ్స్ హ్యాండ్ బాల్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు మెడల్స్ తో పాటు జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ సరితా మాట్లాడుతూ ఈనెల 6 నుండి ప్రారంభమైన 11 వ జోనల్ స్పోరట్స్ మీట్ ఎంతో విజయవంతంగా ముగిసిందని తెలిపారు. ఈ క్రీడా పోటీలకు 14 పాఠశాల నుండి 1190 మంది విద్యార్థులు పాల్గొన్నారు క్రీడా పోటీలను నిర్వహించామనితెలిపారు. క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి ఎంతో గొప్పగా క్రీడలను ఆడాలని తెలిపారు.ఈ క్రీడా పోటీలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రీడా పోటీల పర్యవేక్షణలో భాగంగా జెడ్ ఓ విద్యా రాణి కీలక పాత్ర వహించారు.




## నిబంధనలను పాటించని ప్రైవేట్ పాఠశాలలు




నల్లబెల్లి, నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండల పరిధి లోని ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను ఏమాత్రం పట్టించుకో వడం లేదు. జిల్లా, మండల విద్యాశాఖ అధికారుల ఆదేశాలను సైతం బేఖాతరు చేశారు. ప్రభుత్వ సెలవు దినమైన రెండవ శనివారం పాఠశాలలు నిర్వహిస్తూ విద్యార్థులకు విశ్రాంతి లేకుండా మానసిక ఒత్తిడి పెంచుతున్నారు. రెండవ శనివారం ప్రభుత్వ సెలవు అని ప్రకటించిన నల్లబెల్లి మండల పరిధిలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ స్కూల్ రుద్రగూ డెం, శ్రీ ఆదర్శ వాణి స్కూల్, కారుణ్య జ్యోతి యజమాన్యాలు పాఠశాలను నిర్వహించారు. ఈ విషయంపై మండల విద్యాధికారి చరవాణిలో సంప్రదించగా నాకు తెలియదు....ఎందుకో పాఠశాల యాజమాన్యంను అడగండి అని బదులివ్వడం గమనార్హం. అంటే మండల విద్యాధికారికి మండలంలో ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి నెలకొంది.

## కొనుగోలు కేంద్రాలను సందర్శించిన అడిషనల్ కలెక్టర్



రాయపర్తి, నవంబర్ 8(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని ఐకెపి,వ్యయసాయ మార్కెట్ లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి శనివారం సందర్శించారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. సకాలంలో కాంటాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డి ఎం సివిల్ సప్లై అధికారి సంధ్యా రాణి, ఏపీఎం రవీందర్, ఆర్ ఐ చంద్రమోహన్, సీసీలు యాదగిరి, స్వామి,రాము తదితరులు పాల్గొన్నారు.



# వరద ముంపు లో సేవలు అందించిన పారిశుధ్య సిబ్బంది డ్రైవర్ లకు ప్రోత్సాహకాలు

### నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్

### పారిశుధ్య సిబ్బంది, డ్రైవర్ లకు రూ. వెయ్యి అందజేయాలని నిర్ణయం

### హార్టికల్చర్, నీటి సరఫరా సిబ్బంది, పారిశుధ్య సిబ్బందికి జీ.ఓ నెం.16 ప్రకారం వేతనాలు



వరంగల్ టౌన్, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో వరద ముంపు లో విస్తృతమైన సేవలందించిన పారిశుధ్య సిబ్బందికి ప్రోత్సాహకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బంది, డ్రైవర్ లకు వెయ్యి రూపాయల చొప్పున ప్రోత్సాహకాలు అందజేయనున్నట్లు నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ లు తెలిపారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కమిషనర్ తాను ఇందుకోసం చర్యలు చేపట్టి సిబ్బందికి ప్రోత్సాహకం అందేలా చూస్తామని ,ఇదే క్రమం లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఉద్దేశంతో హార్టికల్చర్, నీటి సరఫరా లో పనిచేసే సిబ్బంది కలెక్టర్ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా జీ ఓ నెం.16 ప్రకారం మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధం గా పెండింగ్ అప్రూవల్ చేసి చెల్లించడం జరుగుతుందని తెలిపారు. జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని జీ ఓ నెం.16 ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని, బల్దియా కు చెందిన భారీ వాహనాలు నడిపే సిబ్బంది వేతనాల పెంపు కోసం గతం లోనే ప్రతిపాదించిన ఫైల్ కు కౌన్సిల్ ఆమోదం తెలుపడం జరిగిందని, ఈ క్రమంలో వారికి కూడా వేతనాలు పెంచడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్మికులకు సంబంధించిన సమస్యలను తీరుస్తామని, 61 సం.లు పైబడి అనారోగ్యానికి గురైన సిబ్బంది కి మెడికల్ గ్రౌండ్స్ లో భాగంగా వారి స్వీయ ఆమోదం మేరకు వారి కుటుంబీకులను విధుల్లో కి తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఇందుకోసం తేదీని త్వరలో ప్రకటిస్తామని, సంవత్సరంలో మూడు కాలాలకు అనుగుణంగా వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు , దుప్పట్లు, వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నామని తెలిపారు. క్షేత్రస్థాయిలో పనిచేసే సిబ్బంది రక్షణ కోసం వ్యక్తిగత రక్షణ పరికరాలు (పి పి ఈ కిట్లు) క్రమం తప్పకుండా అందజేస్తున్నామని పేర్కొన్నారు. చలికాలం మొదలైనందున త్వరలో స్వెటర్లు అందజేస్తామని, ఇందుకోసం అధికారులు సమగ్ర సమాచారంతో ఫైల్స్ ను తయారు చేసి వెంటనే ఆమోదం కోసం పంపాలని ఆదేశించామని తెలిపారు. ఇవే కాకుండా కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తి స్థాయి లో పరిష్కరించాలనే సంకల్పం తో గతంలో మాదిరిగా రెండు షిఫ్టు లు మాత్రమే బయోమెట్రిక్ అటెండెన్స్ వేసే విధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా చూస్తామని అన్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి లేఖ రాశామని పేర్కొన్నారు. పారిశుధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రుల తో సమన్వయం చేసుకుంటూ అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం తో పాటు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల సహకారం తో పారిశుధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామనిఈ సందర్భంగా మేయర్ తెలిపారు

# ప్రజా సంక్షేమం కోసం పాటుపడే మహా నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి

### పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి

### పరకాల పట్టణ కేంద్రంలో ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



పరకాల, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రజా సంక్షేమం కోసం పాటుపడే మహా గొప్ప నాయకుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. శనివారంపరకాల పట్టణ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద పరకాల నియోజవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి , పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి లు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న ప్రజానాయకుడిగా నిలిచారని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య, వ్యవసాయ రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తోందని, ముఖ్యంగా ప్రజల పాలన – ప్రజా సంక్షేమం కోసం మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్యశ్రీ పథకం, కళ్యాణ లక్ష్మి, రైతు రుణ మాఫీ, రైతు భరోసా, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 6కిలోలు ప్రతి ఒక్కరికి కుటుంబాలకు ‘సన్న బియ్యం, అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి,‘200 యూనిట్ ఉచిత విద్యుత్,60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రతి పేదవాడికి తెల్ల రేషన్ కార్డులు, కార్పొరేట్ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థాపన వంటి వివిధ అనేక సంక్షేమపథకాల ద్వారా ప్రజల సంక్షేమానికి పాటుపడుతూ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, ఆయనకు దీర్ఘాయుష్మత్త్వం కలగాలని కోరుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో పరకాల మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిన్నాల గోనాథ్, దుబాసి వెంకటస్వామి, పసుల రమేష్, పర్నెం మల్లారెడ్డి, అల్లం రఘు నారాయణ, పాడి ప్రతాప్ రెడ్డి, నిట్టే బాలరాజు, చందుపట్ల రాఘవరెడ్డి, మడికొండ సంపత్, మడికొండ శ్రీను, మంద నాగరాజు, మార్క రఘుపతి, ఉడుత సంపత్, నల్లెల్ల అనిల్, లక్కం వసంత, పసుల విజయ, దాట్ల కోమల, బొచ్చు జెమిని, గోవింద సురేష్, బొచ్చు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు

# అర్హులైన వారికి అందేలా కృషి చేయాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ,నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అర్హులైన మహిళలు, పిల్లలకు చేరేలా అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారంవరంగల్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి మహిళా శిశు సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ , డి ఆర్ డి ఓ, క్రీడల, సంక్షేమ శాఖలు, శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కలెక్టర్ మహిళా శిశు,





దివ్యాంగుల వయవృద్ధుల సంక్షేమ , శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పూర్వ ప్రాథమిక విద్య కార్యక్రమాలు, గర్భిణులకు బాలింతలకు అందుతున్న సేవలు, మిషన్ వాత్సల్య, శిశు సంరక్షణ కేంద్రాలు, బాల్యవివాహాల నిర్మూలన, పోషన్ అభియాన్, బేటి బచావో బేటి పడావో, చైల్ హెల్ప్ లైన్, అలాగే ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవసేవలు వంటి కార్యక్రమాలు అమలును కలెక్టర్ సమీక్షించి సమర్ధ నిర్వహణకు పలు సూచనలు చేశారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై దృష్టి సారించాలని, మొదటి ప్రాధాన్యత తీసుకున్న భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు.బేటి బచావో బేటి పడావో కార్యక్రమం కింద 2025 -26 కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలలో గీజర్లు ఏర్పాటు చేయాలన్నారు. మహిళ, శిశు సంక్షేమ, యువజన క్రీడల శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మూడు నెలలపాటు కబడ్డీ ఖోఖో, వాలీబాల్ క్రీడలను 20 పాఠశాలల్లో నిర్వహించాలని, వాటి నిర్వహణకు అవసరమగు క్రీడా సామాగ్రి ఏర్పాటు చేయాలన్నారు. బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా వంద మంది కేజీబీవీ విద్యార్థులను నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ కు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. బాల, బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న 100 గ్రామాల్లో నిష్పత్తి సూచించే బోర్డులను గ్రామపంచాయతీలలో ప్రదర్శించుటకు చర్యలు తీసుకోవాలని అన్నారు. అడ్వెంచర్ ఆక్టివిటీస్ లో భాగంగా ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థులను పాకాల, బటర్ఫ్లైపార్కు తీసుకెళ్లాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని ప్రతి అంగన్వాడీ కేంద్రంలో కనీస వసతులైన తాగునీరు, టాయిలెట్ డిసెంబర్ 15 నాటికి అందుబాటులోకి తీసుకోరావాలని సంబంధించిన ఇంజనీరింగ్ అధికారులకు సూచించారునశా ముక్త్ భారత అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి అవగాహన కార్యక్రమంలో నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ, ఇంఛార్జి డిఆర్డిఓ రామిరెడ్డి, జిడబ్ల్యూ ఓ రాజమణి, డిఎంహెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, జిల్లా పంచాయితీ రాజ్ అధికారి ఇజ్జగిరి, జిల్లా బిసి, ఎస్సి, ఎస్టీ సంక్షేమ అధికారులు పుష్పలత,జిల్లా క్రీడల అధికారి అనిల్ భాగ్యలక్ష్మి, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సౌజన్య సిడిపిఓలు మధురిమ, విద్య, సఖి, చైల్ హెల్ప్లైన్, పోషన్ అభియాన్, డిహెచ్ఈడబ్లు సమన్వయకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన కాళేశ్వరం క్షేత్రం

### సంకటహర చతుర్ది సందర్భంగా

### అనుబంద దేవాలయాలలో ప్రత్యేక పూజలు

కాళేశ్వరం నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయం లో కార్తీక మాసం సంకటహర



చతుర్దశి సందర్భంగా శనివారం భక్తుల రద్దీ నెలకొంది. తెలంగాణ మహారాష్ట్ర చత్తీస్గఢ్ రాష్ట్రాల నుంచి భక్తులు కాళేశ్వరం క్షేత్రానికి తరలివచ్చారు. త్రివేణి సంగమంలో పుణ్య స్నానం ఆచరించి





గోదావరి నది మాతకు దీపారాధన పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంకు చేరుకొని స్వామివారికి అభిషేకం అనుబంధ



దేవాలయాలు శుభానంద దేవి ఆలయంలో కుంకుమార్చన పూజలు, సుబ్రహ్మణ్యస్వామి ఆలయం వద్ద కాలసర్ప పూజలు ముఖ్యంగా నవగ్రహాల వద్ద భారీ సంఖ్యలో భక్తులు శని నివారణ పూజలు నిర్వహించారు. ఉసిరి చెట్టు కింద లక్ష వత్తుల దీపాలు వెలిగించారు.భక్తులకు అనుగుణంగా దేవస్థానం వారు ఉచిత ప్రసాదల వితరణ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు భక్తుల తో కిటకిటలాడింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# విద్య కు విలువ ఇవ్వని ప్రభుత్వం

### రెండేళ్లలో దాదాపు వంద మంది పిల్లలు సూసైడ్ చేసుకున్నారు

### మొన్న హుజురాబాద్ లో శ్రీ వర్షిత ,

### పరకాలలో శ్రీ వాణి ఒకే పరిస్థితిలో చనిపోయారు

### ఆత్మహత్యల పై సీరియస్ గా ఎంక్వైరి చేయాలి

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

### మల్లక్కపేట గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీ వాణి కుటుంబ సభ్యులను పరామర్శించిన కల్వకుంట్ల కవిత



పరకాల, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వం విద్యకు విలువ ఇవ్వడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం మల్లక్కపేట గురుకుల పాఠశాలలో ఆత్మహత్య చేసుకున్న శ్రీ వాణి కుటుంబ సభ్యులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనార్టీ పేదలు చదువుకునే వెల్ఫేర్ హాస్టల్స్ సరిగా నడుస్త లేవన్నారు. అద్దె భవనాల్లో ఉన్న హాస్టల్స్ కు రెంట్లు కూడా కట్టకుండా ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. రెండేళ్లలో దాదాపు 100 మంది పిల్లలు సూసైడ్ చేసుకున్నారని అన్నారు. మొన్న హుజురాబాద్ లో శ్రీ వర్షిత , పరకాలలో శ్రీ వాణి ఒకే పరిస్థితి లో చనిపోయారని తెలిపారు. మగ పిల్లలు, ఆడ పిల్లలు చాలా మంది 8, 9 తరగతి చదివే పిల్లలు సూసైడ్ చేసుకుంటున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని మానవతా కోణంలో చూడాలన్నారు. డిజిపి ఈ ఆత్మహత్య లపై సిరియస్ గా ఎంక్వైరి చేయాలని డిమాండ్ చేశారు. దానికి కారణమైన వారిని సస్పెండ్ చేసి భయంలో పెట్టాలన్నారు. ఉపాధ్యాయులకు పని ఒత్తిడి ఎక్కువ ఉంటే వారికి వెల్ఫేర్ హాస్టల్ లో డ్యూటి వేయవద్దని పేర్కొన్నారు. చనిపోతున్న పిల్లలంతా కూడా మన తెలంగాణ భవిష్యత్ అని శ్రీవాణి చనిపోయిన రోజే ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాడుతామని చెప్పామన్నారు. ఆ కుటుంబాన్ని పరామర్శించామని వారికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కొండ దిగిన వెంకన్న..

# వైభవంగా ముగిసిన బుగులోని బ్రహ్మోత్సవాలు



చివరి రోజున భక్తుల సందడి, మొక్కుల చెల్లింపు

భక్తుల ఉత్సాహం అంచెలు దాటింది

జాతర కమిటీ సమర్థ నిర్వహణ

పోలీసుల భద్రతా బందోబస్తు భేష్

వైద్య శాఖ సకాల సేవలు

విద్యుత్ శాఖ సమన్వయ చర్యలు

పారిశుధ్యం, సేవాదళాల శ్రమకు ప్రశంసలు

స్వామివారి తిరుగు ప్రయాణంతో జాతర సమాప్తి



పారిశుధ్యం, సేవాదళాల శ్రమకు ప్రశంసలు

రేగొండ, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): భక్తి శ్రద్ధల నడుమ ఆపద్బాంధవ, అనాథ రక్షక గోవింద.. గోవిందా... అంటూ భక్తుల ఉత్సాహం, ఆధ్యాత్మిక శోభ కలగలిపిన శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాలు (జాతర) శనివారంతో వైభవంగా ముగిశాయి. సాయంత్రం స్వామివారిని కొండ కిందకు దింపి రథంపై అర్చకులు కూర్మాచలం వెంకటేశ్వర్లు ఇంటికి చేర్చడంతో జాతరకు శుభాంతం పలికారు.ఐదు రోజుల పాటు సాగిన ఈ జాతరలో ప్రతి రోజు భక్తుల సందడి, పూజా వైభవం అలరించింది. గుట్టల నిండా గోవిందా... గోవిందా... నామస్మరణతో భక్తజనం ఉప్పొంగిపోయారు. ఆలయ పరిసరాలు ప్రసాదాలు, హారతులతో నిండిపోయి ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, జిల్లా అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

## భక్తుల ఉత్సాహం అంచెలు దాటింది


జాతర చివరి రోజు కావడంతో ఉదయం నుంచే గుట్టల మీద భక్తుల రద్దీ పెరిగింది. కుటుంబ సమేతంగా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ గోవింద నామస్మరణతో గుట్టలు మార్మోగించారు. సాయంత్రం స్వామివారిని రథంపై అర్చకుల ఇంటికి తీసుకెళ్లిన వేళ భక్తులు పూలు చల్లుతూ, మంగళ వాయిద్యాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. ఆ దృశ్యం అందరినీ అలరించింది.

## జాతర కమిటీ సమర్థ నిర్వహణ

జాతర విజయవంతంగా జరిగేందుకు కార్యనిర్వహణాధికారి బిల్లా శ్రీనివాస్, జాతర కమిటీ ఛైర్మన్ గంగుల రమణా రెడ్డి, కమిటీ సభ్యుల పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు సమర్థంగా చేపట్టారు. ఆలయ సిబ్బంది, సేవాదళాలు, స్థానిక యువకులు సమన్వయంతో పనిచేయడం వల్ల భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా జాతర ఘనంగా ముగిసింది.

## పోలీసుల భద్రతా బందోబస్తు భేష్

భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు పర్యవేక్షణలో సీఐలు కరుణాకర్ రావు, మల్లేష్ యాదవ్ నేతృత్వంలో ఎస్ఐ కె.రాజేష్ ఆధ్వర్యంలో పోలీసులు సమర్థ భద్రతా ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల మార్గదర్శనం, పార్కింగ్ ప్రాంతాల పర్యవేక్షణలో చురుకుగా పనిచేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించారు.



## వైద్య శాఖ సకాల సేవలు

జిల్లా వైద్యాధికారి డా. మధుసూధన్ పర్యవేక్షణలో మండల వైద్యాధికారి డా. హిమబిందు ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య బృందాలు సేవలందించాయి. వైద్య శిబిరాలు, ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేసి భక్తులకు ఆరోగ్య సహాయం అందించారు.

## విద్యుత్ శాఖ సమన్వయ చర్యలు

విద్యుత్ శాఖ అధికారులు ఏడి నాగరాజు, ఏఈ వంగ రాజు సారథ్యంలో ప్రత్యేక బృందాలతో 24 గంటలు అప్రమత్తంగా పనిచేశారు. గుట్టల చుట్టూ ప్రకాశవంతమైన లైటింగ్ ఏర్పాటు చేసి భక్తులకు సౌకర్యం కల్పించారు. విద్యుత్ సరఫరాలో ఎటువంటి అంతరాయం లేకుండా సేవలు అందించడంతో భక్తులు ప్రశంసలు కురిపించారు.

ఎంపీడీవో వేంకటేశ్వర రావు పర్యవేక్షణలో పారిశుధ్య సిబ్బంది ప్రతీ రోజు శ్రమించి జాతర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం హర్షణీయం. అలాగే స్కౌట్స్ అండ్ గైడ్స్, స్థానిక యువకులు, వాలంటీర్లు భక్తులకు మార్గదర్శనం, నీటి సరఫరా, శుభ్రత నిర్వహణలో సమర్థంగా సేవలందించారు. వారి సేవా తపన జాతర విజయానికి తోడ్పడిందని భక్తులు ప్రశంసించారు.

## జాతర శుభాంతంతో భక్తుల సంతోషం

శ్రీ బుగులోని వెంకన్న జాతరకు వచ్చిన భక్తులు సంతృప్తి వ్యక్తం చేస్తూ ఈ ఏడాది ఎంతో ఆధ్యాత్మికంగా, వైభవంగా జరిగిందని, వచ్చే సంవత్సరం ఇంకా ఘనంగా జరగాలని ఆకాంక్షలు వ్యక్తం చేశారు.








# తాగునీటి అష్టకష్టాలు

## పదిహేను రోజులుగా నిలిచిన సరఫరా పట్టించుకోని అధికారులు



మల్హర్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఒకటో వార్డు నుండి మూడో వార్డుల్లోని ప్రజలు గత పదిహేను రోజులుగా త్రాగు నీటి కోసం అష్టకష్టాలు పడుతున్నారు. కనీసం తాగేందుకు చుక్క నీరు లేక అవస్థలు పడుతున్న పట్టించుకునే వారే లేరంటూ ఆ వార్డుల్లోని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు ఎప్పుడు రాదని వచ్చిన అరబిందే కూడ నిండని పరిస్థితి నెలకొందని తెలుపుతున్నారు. ఒకటి 2వార్డు,3 వార్డుల్లోని ప్రజలకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మానేరు నుండి వాటర్ ట్యాంక్ ద్వారా సరఫరా చేసే నీరే ప్రదానం. ఐతే పైపుల మరమ్మతుల పేరుతో పంచాయతీ సిబ్బంది పదిహేను రోజుల పాటు ప్రజల అవసరాలను నిర్లక్ష్యం చేయడం మూలంగా త్రాగు నీటి కోసం తండ్లాడుతున్నారు. నిత్యం ప్రజలకు నీటిని సరఫరా చేసే పంచాయతీ అధికారులు పదిహేను రోజులుగా సరఫరా చేయక పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసరాలకు వంట, దుస్తులు, పశువులు, త్రాగేందుకు నీరు లేక అష్టకష్టాలు పడుతున్నామని ఆ వార్డుల్లోని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తాగునీటి సమస్య వెంటనే తీర్చాలని కోరుతున్నారు.

# జోనల్ క్రీడోత్సవాల్లో విద్యార్థుల ప్రతిభ చాటారు : సీఐ సురేష్



ములుగు ప్రతినిధి, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య : జోనల్ క్రీడోత్సవాల్లో విద్యార్థులు తమ ప్రతిభను చాటారని, క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి మరో విజయానికి నాంది అవుతుందని ములుగు సీఐ సురేష్ అన్నారు. ములుగు మండలం జాకారం సోషల్ వెల్ఫేర్ స్కూల్లో మూడు రోజులపాటు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన జోనల్ స్థాయి క్రీడోత్సవాల ముగింపు కార్యక్రమానికి సీఐ సురేష్తోపాటు డిప్యూటీ స్పోర్ట్స్ ఆఫీసర్ రూత్ మణి, భూపాలపల్లి, ఆసిఫాబాద్ డీసీవోలు భిక్షపతి, యాదగిరిలు హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలు వివిధ ప్రాంతాల విద్యార్థుల మధ్య స్నేహభావాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. గురుకులాల స్థాయిలో క్రీడలు ఎంతో ఉత్సాహం, ఆనందం నింపుతాయని అన్నారు. క్రీడోత్సవాలను విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్, పీఈటీలు, పీడీలు, అధ్యాపకులను ఆయన అభినందించారు. మొత్తం ఐదు జిల్లాల పరిధిలోని 935 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్లో 14 ఏళ్ల విభాగంలో మంథని, 19 ఏళ్ల విభాగంలో జాకారం విజేతలుగా నిలిచాయి. అథ్లెటిక్స్ విభాగంలో ఓవరాల్ ఛాంపియన్షిప్ అండర్-14లో కాసిపేట, అండర్-17లో కాసిపేట, అండర్-19లో జైపూర్ గెలుచుకున్నాయి. రూరల్ ఛాంపియన్షిప్ ఇండివిడ్యువల్ విభాగంలో మధు (కాసిపేట), ఎం.రంజిత్ (ఏటూరునాగారం), కె.సాత్విక్ (జైపూర్) ప్రతిభ కనబరిచారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ చంద్రశేకర్, ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపల్ పిచ్చిరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ శ్రీనాథ్, ప్రభాకర్, సురేష్ బాబు, శ్రీను, సుధాకర్, పీడీ వెంకటరెడ్డి, పిఈటి చంద్రమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రసాద్, సెక్రటరీ యాదగిరి, అధ్యాపకులు రామచంద్రం, రజిని, బ్రహ్మచారి, సంపత్, ఆనంద్, మమత, పుల్లయ్య, దయానంద్, ముఖేష్, శ్రీనివాస్, రాములు, సదయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి. జన్మదిన వేడుకలు



తాడ్వాయి నవంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : హైదారాబాద్ జూబ్లీహిల్స్ లోని ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా జనం మెచ్చిన నేత అనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేసిన తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానిత్ రవి చందర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, తాడ్వాయి మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ ముదిరాజ్,మేడారం ట్రస్ట్ బోర్డు చైర్మన్ అరెం లచ్చు పటేల్, ములుగు జిల్లా సీనియర్ నాయకులు ఎర్రబెల్లి మనోజ్ కుమార్,మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వర్ రావు,బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎండీ ముజఫర్,సహకార సంఘం మాజీ చైర్మన్ పాక సాంబయ్య,బీసీ సెల్ మండల అధ్యక్షులు యాశాడపు మల్లయ్య,సింగిల్ విండో డైరెక్టర్ యానాల సిద్ధి రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగమణి,గ్రామ కమిటీ అధ్యక్షులు రాపోలు సంజీవ రెడ్డి, యువజన నాయకులు గంట సాయి రెడ్డి, కోరం నందు, జాలిగపు జంపన్న ,మహిళా తదితరులు పాల్గొన్నారు.



## ఎడ్ల యాదగిరిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘనపూర్,(చిల్పూర్) నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా చిల్పూర్ మండలం రాజవరం మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడ్ల యాదగిరి ఆరోగ్య సమస్యతో బాధపడుతున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి శనివారం ఎడ్ల యాదగిరిని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గడ్డమీది సురేష్, నాయకులు జక్కుల రాజయ్య, మండల నాయకులు రాజవరం గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## మొక్కజొన్నలు కొనుగోలులో జాప్యం చేస్తున్న అధికారులు

తాడ్వాయి నవంబర్ 08మేజర్ న్యూస్ సూర్య : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన మొక్కజొన్న పంటను కొనుగోలు చేయడంలో అధికారులు జాప్యం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా ఇటీవల మార్క్ పెడ్ ,మక్స్ మార్కెటింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా గత నెల 29న హడావుడిగా మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అయినప్పటికీ కొనుగోలు ప్రారంభించకపోవడంతో రైతులు అనేక విధాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి కొనుగోలు చేయకపోవడం ఏమిటని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే వర్షా ప్రభావం పరిస్థితుల వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొన్న రైతులు ప్రస్తుతం మొక్కజొన్నలు కొనుగోలు చేయకపోవడంతో మనస్థాపం చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు దీనిపై వెంటనే స్పందించి మొక్కజొన్న కొనుగోలు చేపట్టాలని మండల రైతులు కోరుతున్నారు.

## ఘనంగా సీఎం పుట్టినరోజు వేడుకలు



ములుగు రూరల్, నవంబర్8, మేజర్ న్యూస్ సూర్య : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టిన రోజు వేడుకలను శనివారం ములుగులో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ములుగులోని గాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు పొడాల ఓం ప్రకాష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పేదలకు పండ్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో ప్రజలకు ఆర్థిక భరోసా కలుగుతోందని నాయకులు పేర్కొన్నారు. సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్న సీఎం సుభిక్షంగా ఉండాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి అహ్మద్ పాషా, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షకీల్, పీఎసిఎస్ చైర్మన్ చిక్కుల రాములు, వైస్ చైర్మన్ మర్రి రాజు, హజీ పాషా, ఓడరాజు, బోడ రఘు, కోగిలి రాంబాబు, నూనేటి శ్యామ్, కుక్కల నాగరాజు, బోడసతీష్, లావుడ్య రమేష్, గందె రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి మద్దతు ధర పొందాలి



## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

పర్వతగిరి, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: రైతులు పంట ఉత్పత్తులను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శనివారం పర్వతగిరి మండలం మాల్యా తండా, ఏనుగల్లు, చౌటపల్లి గ్రామాల్లో ఐ కె పి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రైతులు కొనుగోలు కేంద్రంలో పోసుకున్న ధ్యానం కుప్పలను పరిశీలించి, ధాన్యం ఎప్పుడు తీసుకువచ్చారు, స్థానికంగా కల్పించిన వసతులపై రైతులను అడిగి తెలుసు కున్నారు. ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో





ధాన్యం విక్రయించి, మద్దతు ధర పొందాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని వసతులు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. భారీ వర్షాలకు నష్టపోయిన పంట వివరాలు ఆదివారంలోగా నమోదు చేసుకోవాలని కలెక్టర్ రైతులను కోరారు. వ్యవసాయ అధికారులు పంట నష్టపోయిన ఏ ఒక్క రైతు వదలకుండా అర్హులైన రైతులందరి నష్ట వివరాలు ఆదివారం సాయంత్రం లోగా నమోదు చేసి నివేదిక సమర్పించాలని వ్యవసాయ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జెడ్పి సీఈఓ, ఇంచార్జి డిఆర్డీఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, ఐకెపి సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి



హనుమకొండ సూర్య ప్రతినిధి, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: హనుమకొండ జిల్లా పరిధిలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్ రెడ్డి శనివారం పరిశీలించారు. ధర్మసాగర్ మండలం ఉనికి చర్ల, ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను నిర్వాహకులను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ఆరబోసిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అమ్మకానికి ధాన్యాన్ని తీసుకు వచ్చిన రైతులతో అదనపు కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏర్పాట్లు, కొనుగోలు ప్రక్రియ సంబంధించిన వివరాలను నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేయాలని నిర్వాహకులకు అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి సూచించారు.2

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



హనుమకొండ టౌన్, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం శనివారం వరంగల్ కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామిరెడ్డి ఎర్రగడ్డ డివిజన్ లోని సుల్తాన్ నగర్ లో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ , ఎమ్మెల్యేలు గణేష్ గారు, భూపతి రెడ్డి , మధుసూదన్ రెడ్డి , తుడి మేఘ రెడ్డి , రాజేష్ రెడ్డి , ఎమ్మెల్సీ దండె విటల్ తాహెర్ బిన్ హమద్ తో కలిసి గడప గడప ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మేయర్

వరంగల్ టౌన్, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని నగర మేయర్ గుండు సుధారాణి శనివారం హైదరాబాదులో రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ తో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు



# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



మల్హర్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య :తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన తాడిచెర్ల లో శనివారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయురా రోగ్యంగా ఉండాలని వారి నేతృత్వంలో ఇంక మరెన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువై రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి జరగా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాడిచెర్ల గ్రామ శాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, సినీయర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ అభ్యర్థి దిలీప్ రెడ్డి విజయం కోసం ప్రత్యేక పూజలు

గీసుగొండ నవంబర్ 07 మేజర్ న్యూస్ (సూర్య)జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకాల దిలీప్ రెడ్డి ఘన విజయం సాధించాలనే సంకల్పంతో, గీసుగొండ మండలంలోని శాయంపేట హావేలి గ్రామంలో ఉన్న శ్రీ ఆది మహాలక్ష్మి సమేత పాంచాల రాయస్వామి దేవాలయంలో బీజేపీ గీసుగొండ మండల అధ్యక్షులు కొంగర రవికుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.కాకతీయుల కాలంలో నిర్మితమైన ఈ ప్రాచీన దేవాలయంలో అర్చకులు వేద మంత్రాలతో పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కొంగర రవికుమార్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బీజేపీ అభ్యర్థి లంకాల దిలీప్ రెడ్డి విజయం సాధించి జూబ్లీహిల్స్ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తారని ఆశాబావ్యక్తం చేశారు.ఈ విజయం తెలంగాణలో బీజేపీ బలాన్ని మరింత పెంచుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంగెం మండల అధ్యక్షుడు దామెరుప్పుల చంద్రమౌళి,15వ డివిజన్ అధ్యక్షుడు ల్యాదేళ్ల



ప్రభాకర్,బీజేపీ నాయకులు రంజిత్,జక్కు చేరాలు,బుక్య వెంకన్నా పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

చిట్యాల, నవంబర్ 8 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి కేకు కోసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అనంతరం గూట్ల తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పటి నుండి పేద ప్రజల సేవయేగా తలచి, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలను తీసుకువచ్చి అమలు చేస్తున్నారని అన్నారు. అభివృద్ధి సంక్షేమం, పేదలకు అనేక పథకాలను అమలు చేస్తూ రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డి కిష్టయ్య, కార్యదర్శి చిలుకల రాయ కొమురు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూల శంకర్ గౌడ్, నాయకులు అల్లకొండ కుమార్, బండి భగవాన్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, దబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, గుర్రపు తిరుపతి గౌడ్, రత్న అంకూస్, ఎండి రాజ్ మహమ్మద్, పట్టెం శంకర్, ఆరెపల్లి మల్లయ్య, రాజమౌళి, గుర్రపు అశోక్, శనిగరపు మొగిలి, బుర్ర మల్లేష్ గౌడ్, పుల్ల సమ్మయ్య, ఏకు కిషన్, మొలుగూరి కుమార్, క్యాతం మార్కండేయ, కంచు శ్రీకాంత్, ముష్కే నాగరాజు, అల్లం రాజు, అందుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

వెంకటాపురం నూగూరు నవంబర్ 8 సూర్య మేజర్ న్యూస్: ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారుఈ కార్యక్రమంలో







పిఎసిఎస్ చిడెం మోహన్ రావు జిల్లా ఉపాధ్యక్షులు మన్యం సునీల్ బాబు కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శివ పల్నాటి ప్రకాష్ సుందర్రావు మాస్టర్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సాయి రంగయ్య నాయుడు మద్దుకూరి ప్రసాదు మురళి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# క్రీడలతోనే మానసిక ఒత్తిడి దూరం

### ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి

### 8వ వార్షికోత్సవం సందర్భంగా తాడిచెర్ల ఓసిపి లో క్రీడా పోటీలు

మల్హార్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : క్రీడలతోనే శారీరక ఉల్లాసంతో పాటు మానసిక ఒత్తిడి దూరం అవుతుందని ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచెర్ల లో ఉపరితల బొగ్గు తవ్వకాలు చేపడుతున్న ఏఎమ్మార్ కంపెనీ ఎనిమిదవ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఏఎమ్మార్ సిఅండ్ ఎండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు కార్మికులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీలను ఏఎమ్మార్ వైస్ ప్రెసిడెంట్





ప్రభాకర్ రెడ్డి, సీనియర్ జనరల్ మేనేజర్ కేఎస్ఎన్ మూర్తి తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ క్రీడా పోటీలు వారం రోజుల పాటు జరుగుతాయని అనంతరం గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి క్రీడాకారుడు స్నేహ పూర్వక వాతావరణంలో ఆటలు ఆడాలని ఆకాంక్షించారు. ఓటమే గెలుపుకు నాంది పలుకుతుందని పోటీల్లో ఓడిన వారు నిరుత్సాహం చెందకుండా రాబోయే ఆటల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి. శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ బాబు, వెల్ఫేర్ ఆఫీసర్ రమేష్ బాబు అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

స్టేషన్ ఘనపూర్, నవంబర్ 08,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదేశాల మేరకు శనివారం స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండ లాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేకే కట్ చేసి సీఎం కు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శిరీష్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు.అందులో బాగంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరగానేస్టేషన్ ఘనపూర్ నియోజవర్గ అభివృద్ధికి 1400 కోట్ల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రజల క్షేమం కోరే సీఎం రేవంత్ రెడ్డి నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతోఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జ్ నాగరబోయిన శ్రీరాములు ,జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు,మాజీ ఎంపీటీసీ గన్ను నర్సింహులు,పురుమాని రజాక్ యాదవ్,జిల్లా నాయకులు కొలిపాక సతీష్, అంబటి కిషన్ రాజ్, గట్టు రమేష్, సింగపురం వెంకటయ్య,నీరటి ప్రభాకర్,నక్క పాపయ్య, తాటికొండ యాదగిరి,పల్లెరవి,గట్టు కోటేశ్వర్,సౌదరపల్లి సంపత్ రాజ్,దుబాయ్ ఎల్లయ్య నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఇల్లందుల విజయ్, యూత్ కాంగ్రెస్ మాజీ మండలాధ్యక్షుడు ఐలపాక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పిఎం ఉజ్వల యోజన పథకాన్ని వినియోగించుకోవాలి



చిట్యాల, నవంబర్ 8 మేజర్ న్యూస్: ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకాన్ని పేద ప్రజ లందరూ వినియోగించుకోవాలని బిజెపి మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు. శని వారం మండల కేంద్రంలో ఆయ న మాట్లాడుతూ గ్యాస్ కనెక్షన్ కోసం రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దేశంలో మహిళలు వంట చేసుకునే సమయంలో ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని గమనించి నరేంద్ర మోడీ ఈ ఉచిత గ్యాస్ పథకాన్ని అమలు చేశారని చెప్పారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉపయోగపడిందని దీని ద్వారా గృహిణులు చాలా ఆనందం వ్యక్తం చేశారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో పథకం అమల్లో ఉందని గ్యాస్ అవసరమున్న వారు ఆధార్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్, రెండు పాస్ ఫోటోలతో దగ్గరలోని గ్యాస్ ఏజెన్సీ, గ్రామాల్లో ని బిజెపి కార్యకర్తలకు సర్టిఫికెట్లు ఇచ్చి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బుర్ర వెంకటేష్ గౌడ్ కోరారు.

## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ జన్మదిన వేడుకలు



గణపురం రూరల్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య: గణపురం మండలం శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు మహిళా మండల అధ్యక్షురాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, యువజన నాయకులు, గౌడ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి

## రూ.3 లక్షల 50 వేల చెక్కు పంపిణీ

చెన్నారావుపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: చెన్నారావుపేట మండలం సూర్య పేట,ఆమీనబాద్ తండాలో శనివారం దొంతి మాధవ రెడ్డిఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్దన రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేసారు.. సూర్యాపేట తండా ఆమీనాబాద్ తండా గొల్లబామ తండా లకు చెందిన వాంకుడొతు సునీత,దారవత్ గణేష్ దరవత్ హేముల, అంగోతు హైమవతి నారోగ్యానికి గుర్రై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.. ఈ మేరకు బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 3 లక్షల 50 వేల రూపాయల చెక్కుని అందించారు..ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రునాయక్,మాజీ సర్పంచ్ కిషన్ నాయక్,మాజీ ఎంపిటిసి భద్రు నాయక్, అమీనాబాద్ తండా గ్రామ అధ్యక్షుడు రవీందర్, మాజీ సర్పంచ్ స్వామి, నాయక్అమీనాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ బండి బాలరాజు,దరావత్ రాములు, రఘు బీమా రాములు అయిత తిరుపతి,అబ్బి రెడ్డి,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



రాయపర్తి,నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య : మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 5్వ5శి వ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్



కాంగ్రెస్ అధ్యక్షుడు జాటో హమ్యాన్ నాయక్ కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల కేంద్రంలోని కొత్త రాయపర్తి కాలనీ లో శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి, నాయకులు ఆకుల సురేందర్రావు, భూక్య సమ్మయ్య రెంటాల గోవర్ధన్ రెడ్డి, పాల్వంచ కోటేశ్వర్, మందడి సుదర్శన్ రెడ్డి ఎండి నహీం, పెండ్లి మహేందర్ రెడ్డి, మచ్చ రమేష్, ఉల్లంగుల యాదగిరి ఎండి గౌస్ ఖాన్, ఎండి ఉస్మాన్, కందికట్ల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు




భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 08 మేజర్ న్యూస్:జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని ఎన్ ఎస్ యు ఐ, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్ యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా డిస్టిక్ కన్వీనర్ చిట్యాల అఖిల్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి అయినప్పటి నుండి పేద బడుగు బలహీన వర్గాల ప్రజల సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా ఉపాధ్యక్షులు పోతర్ల ప్రేమ్ కుమార్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అసెంబ్లీ కోఆర్డినేటర్ తిలక్ చారి, రాజు,అనూప్, ప్రవీణ్, భాస్కర్, స్వాతి కిరణ్, రాజబాబు, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ పి లో పలువురి చేరిక

భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 08 మేజర్ న్యూస్: తెలంగాణ రాజ్యాధికార పార్టీ లో అంబేద్కర్ హమాలీ సంఘం అధ్యక్షులు బొమ్మెర చంద్రశేఖర్ సంఘం నాయకులు రవి పటేల్ ఆధ్వర్యంలో శనివారం చేరారు. ఈ సందర్భంగా రవి పటేల్ వారిని పార్టీలోకి ఆహ్వానిస్తూ పార్టీ కండువాలు కప్పారు. అనంతరం హమాలి సంఘం నాయకులు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేసి తెలంగాణలో బహుజనులందరినీ కలుపుకొని రాజ్యాధికారం దిశగా వెళుతున్నందున మేమందరం కూడా వారితో కలిసి నడవడానికి సిద్ధంగా ఉన్నామని తీన్మార్ మల్లన్న జెండా ఎజెండా మాకు నచ్చి పార్టీలో చేరడం జరిగిందని విద్య వైద్యం సత్వర న్యాయం పేదలకు రెండు ఎకరాల భూమి గృహ నిర్మాణం వంటి ఎన్నో అంశాలు కీలకంగా మల్లన్న ఎజెండాలో ఉన్నాయని ఈ సందర్భంగా అన్నారు.

## అయ్యప్ప మాలధారణ స్వాముల పాదయాత్ర



మంగపేట, నవంబర్ 8, సూర్య (మేజర్ న్యూస్):మండలంలోని రమణక్కపేటకి చెందిన పలువురు అయ్యప్ప మాలాధారణ స్వాములు ఆ గ్రామం నుంచి మల్లూరు శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం వరకు శుక్రవారం ఉదయం పాదయాత్ర చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించుకున్నారు. కార్యక్రమంలో కనుకుంట్ల నాగరాజు గురు స్వామి, సాయి, భాను, నాగేంద్ర బాబు, నరేష్, రవి మరియు తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా కమిటీల ఎన్నిక



భూపాలపల్లి సూర్య ప్రతినిధి నవంబర్ 08 మేజర్ న్యూస్: జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా కమిటీలను శనివారం ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గా నారగోని ఎల్లస్వామి గౌడ్,మహిళ అధ్యకురాలుగా ఎద్దు పుష్ప, యూత్ అధ్యక్షులు మద్దెల విజయ్



లను నియమించారు.జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ల ఆదేశాలతో జాతీయ బిసి సంక్షేమ సంఘం లో పలువురికి నూతన జిల్లా బాధ్యత లు అప్పగించినట్లు జాతీయ బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాటికంటి రవికుమార్ పేర్కొన్నారు.కాగా జిల్లా ప్రధాన కార్యదర్శి నార గోని ఎల్లస్వామి గౌడ్,మహిళా అధ్యక్షురాలు గా ఎద్దు పుష్ప, యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు గా మద్దెల విజయ్ ను నియమించడం జరిగింది. కాగా తమ నియామకానికి



సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకుల కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంత్రి రాకేష్, బిసి సంక్షేమ సంఘం నియోజకవర్గ వర్గ కన్వీనర్ అమృత అశోక్,నాయకులు కుసుమ రాము,వంగ పళ్ళ రాజయ్య,సంగెం దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

## పల్లె దవాఖాన కు శ్రీనివాస్ రెడ్డి కుర్చీలు అందజేత




రాయపర్తి, నవంబర్ 8(మేజర్ న్యూస్ సూర్య): మండలంలోని మైలారం గ్రామంలోని పల్లె దవాఖాన సిబ్బంది వినతి మేరకు శనివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి 6 కుర్చీలు, ఒక టేబుల్ ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో వైద్య సేవలు ఎంతో అవసరం అన్నారు ఈ రోజులలో వైద్యం ఎంతో విలువైందని పల్లె దావాఖానాలో అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధి లేతాకుల మధుకర్ రెడ్డి,సంధి వంశీధర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బోయిని కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంటర్నేషనల్ రేడియాలజీ డే వేడుకలు



భూపాలపల్లి సూర్య, ప్రతినిధి నవంబర్ 08 మేజర్ న్యూస్: భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఇంటర్నేషనల్ రేడియాలజీ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ లో రేడియాలజీ సృష్టికర్త విల్హెల్మ్ కాన్రాడ్ రోంట్జెన్ చిత్రపటానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత, ప్రవీణ్, అనురూప్, రేడియోగ్రాఫర్స్ వెంకటేష్, తిలక్, వెంకట్ మనీషా తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



వర్ధన్నపేట నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి 56వ, పుట్టిన రోజు వేడుకలు వర్ధన్నపేట నియోజక వర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం అధ్వర్యంలో కేకు కట్టు చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం, వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, టౌన్ ప్రసిడెంట్ మైస సురేష్, సీనియర్ నాయకులు పోషాల వెంకన్నగౌడ్ లు విలేఖర్లతో మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల యెక్క జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయని నమ్మి పేద వారికి కార్పోరేట్ స్థాయిలో విద్యను అందించాలని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ , ప్రభుత్వ బడుల దశ, దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి విజన్ ఏమిటో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ రెండు సంవత్సరాల పాలనలోనే పదేళ్ల కోల్పోయిన అభివృద్ధి, సంక్టేమాలు ప్రజలకు చేరువవుతున్నాయన్నారు. దళితుల వర్గీకరణ పై తీసుకున్న సాహసోపేత నిర్ణయం, అలాగే క్యాబినెట్లో ఐదుగురు దళిత మంత్రులను చేర్చడం ద్వారా ఆయన చూపిన సామాజిక, న్యాయ బద్ధత సమానత్వానికి చిన్హంగా నిలుస్తుంది రాజ్యాధికారం లో అధికారుల, మంత్రుల, ఎమ్మెల్యే ల స్థాయిలో దళితులకు సముచిత ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి ఆత్మను సార్థకం చేశారు,దొర గడీ లను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తెచ్చారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు మరుపట్ల అరుణ, మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుధీర్,మంచాల రామకృష్ణ,టి , కత్రీయాల, ఇల్లంద టెంపుల్ చైర్మన్లు కట్ట వెంకటయ్య,మైదం బుచ్చి మల్లు, టెంపుల్ డైరెక్టర్లు గుంటీ కుమారస్వామి,నూనావత్ ఖీమా నాయక్, మార్కెట్ డైరెక్టర్ అంగోత్ నాను నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుజ్జ రవీందర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ నంబర్ ఎండి అన్వర్,బండౌతపురం మరుపట్ల సాయికుమార్,ల్యాబర్తి,కొత్తపెల్లి,నల్లబెల్లి, వెంకట్రావు పెల్లి గ్రామాల అధ్యక్షులు చిదుముల్ల భాస్కర్,తాళ్ళపెల్లి యాదగిరి గౌడ్,తాటికాయల దిలీప్, ఎండి వలి పాషా,చెన్నారం మాజీ సర్పంచ్ సింధం లక్ష్మీనారాయణ, అబిడి సోమిరెడ్డి,గడ్డం సమ్మయ్య గౌడ్,మల్లెపాక సమ్మయ్య సంకినేని దేవేందర్ రావు,చిటూరి రాజు,నారాయణ,లింగం రజిత రెడ్డి,మెరుగు రమేష్,మడత ప్రశాంత్ గౌడ్,బక్కతట్ల లింగా రాజు,దుబ్బ యాకయ్య,సంకినేని గంగా రాజు, ఆరెల్లి నాగరాజు,పోషంపెల్లి స్వామి,మెరుగు మహేష్ గౌడ్ లు పాల్గొన్నారు.





## ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

జఫర్ గడ్, నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య: మండల కేంద్రంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను యూత్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అన్నెబోయిన బిక్షపతి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి పండ్ల పంపిణీ చేశారు. చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో సంక్షేమ పాలన వేగం పెరిగిందన్నారు. ప్రజల అవసరాలకే ప్రాధాన్యత ఇచ్చే విధానంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ మార్కెట్ మాజీ వైస్ చేర్మెన్ మారపెల్లి ప్రభాకర్ గ్రామశాఖ అధ్యక్షులు నీలం సారంగం మంచాల అనిల్ మాజీ ఎంపీటీసీ జ్యోతి యాకన్న తోట శంకర్ తాటికాయల ఎల్లయ్య మండల కాంగ్రెస్ నాయకులు కుల్ల రాజు మాజీ సర్పంచ్ బానోత్ లచ్చిరాం నాయాక్ మాజీ ఉప సర్పంచ్ సింగారపు వెంకట నర్సయ్య కాంగ్రెస్ నాయకులు పట్టపురి కృష్ణ ఎండి దస్తగిరి ఎండి మహబూబ్ అలీ అరకాల సోమశేఖర్ మారపెల్లి బాబు నంచర్ల కోటి తాటికాయల యాకయ్య బానోత్ రవి బైరి అనిల్ గుడ్డెటి ఎల్లయ్య తాటికాయల కర్రే సాయిలు ఇల్లందల యాకనాథం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నాణ్యతలేని రోడ్డు దుస్థితికి బాధ్యులు ఎవరు..?

**- సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు పోరిక రాహుల్ నాయక్**





ములుగు, నవంబర్ 8, మేజర్ న్యూస్ సూర్య : ములుగు నుంచి హనుమకొండకు వెళ్లే ప్రధాన రహదారిపై జాకారం సమీపంలో కేవలం మూడు నెలల క్రితం వేయబడిన నూతన తారు రోడ్డు ఇప్పటికే దెబ్బతినడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహం రేపుతోంది. ఈ నిర్లక్ష్యానికి కారణం ఎవరని, నాణ్యత లోపమా లేక అధికారుల పర్యవేక్షణ లోపమా అని సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోరిక రాహుల్ నాయక్ ప్రశ్నించారు. కాంట్రాక్టర్ ధనార్జనే ధ్యేయంగా నాణ్యతా ప్రమాణాలు పక్కనబెట్టి రోడ్డు పనులు నిర్వహించడం, సంబంధిత అధికారులు కళ్లుమూసుకుని చూడకుండా వ్యవహరించడం తోనే ఇలాంటి పరిస్థితి ఏర్పడిందని ఆయన విమర్శించారు. ఈ రోడ్లపై జరిగే ప్రమాదాలకు, ప్రాణనష్టాలకు కూడా అధికారుల నిర్లక్ష్యమే కారణమని, అధిక వేగంతో వెళ్తున్న వాహనాలను నియంత్రించడంలో కూడా అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకనైనా శాఖల మధ్య సమన్వయంతో కఠిన చర్యలు తీసుకుని ప్రజల ప్రాణాలు కాపాడాలని, నిర్లక్ష్యం చేసిన కాంట్రాక్టు కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా ఉన్నతాధికారులను ఆయన డిమాండ్ చేశారు.



## కాటారం లో పెద్దమ్మ గుడికి శంకుస్థాపన

కాటారం, నవంబర్ 08, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండల కేంద్రంలో ముదిరాజ్ కుల సంఘం ఆధ్వర్యంలో కుల దేవత అయిన పెద్దమ్మ గుడి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముదిరాజ్ కుల సంఘం పెద్దలు వివిధ గ్రామాల కుల బంధువులు పూజా కార్యక్రమానికి తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం అధ్యక్షులు ఓలపు రాజబాబు, నాయిని శ్రీనివాస్, జోడు శ్రీనివాస్, జియ్యారి మల్లేష్,బల్ల సమ్మయ్య, సిరిసిల్ల నరేష్ ,బొంతల సంతోష్,జోడు సత్యనారాయణ, అట్టెం పోచయ్య,గాడిచర్ల హరీష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీఎం రేవంత్ జన్మదిన వేడుకలు



గీసుగొండ నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు గీసుగొండ మండలంలో ఘనంగా నిర్వహించారు.మండలంలోని కొనాయిమాకుల గ్రామంలోని ఏకశిలా లారీ యూనియన్ అడ్డలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ వేడుకలను ఓరుగల్లు లారీ యూనియన్, ఏకశిలా లారీ యూనియన్,ఆర్ఆర్ఆర్ చింతలపల్లి హమాలీ యూనియన్ ఆద్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ ఓబీసీ సేవాదళ్ రాష్ట్ర నాయకుడు గోదాసి చిన్న,ఫర్టిలైజర్ కాంట్రాక్టర్ భౌరిశెట్టి నారాయణ పాల్గొని కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు.అనంతరం గోదాసి చిన్న మాట్లాడుతూ పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సూచనల మేరకు అన్ని యూనియన్లు ఐక్యతతో ముందుకు సాగి డ్రైవర్లు, హమాలీల అభివృద్ధి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గోరేమియా,గోదాసి వీరేశం,రాకేష్ సింగ్,రమేష్ పటేల్ యూనియన్ నాయకులు,లారీ ఓనర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మండలంలోని మచ్చాపురం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు.

## వివాహ నిశ్చితార్థం కార్యక్రమానికి హజరైన ఫాక్స్ చైర్మన్



మల్హార్, నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని గాదంపల్లి గ్రామానికి చెందిన కొమ్ము తిరుపతి– సులోచన పెద్ద కుమారుడు అనిల్ – సౌమ్య ల వివాహ నిశ్చితార్థం కార్యక్రమం శనివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ నిశ్చితార్థానికి హాజరైన పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య హజరై కాబోతున్న నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మల్లారం గ్రామంలో జరిగిన చాట్లపల్లి రఘు నిశ్చితార్థానికి హజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అడువాల మహేష్, గాదం సత్యం, తొగరి లింగయ్య, కోరబోయిన రమేష్, గాదం దశరథం,గాదం రవి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వాదించారు.

# కొడకండ్ల మండల కేంద్రంలో సీఎం
# ఎనుమల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

### - ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొడకండ్ల నవంబర్ 8మేజర్ న్యూస్ (సూర్య) : కొడకండ్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా కేకుకట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ నాయక్ మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, ఏ ముఖ్యమంత్రి చేయని ,సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సమయపాలన పాటిస్తూ, తెలంగాణ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నూనె ముంతల సోమనర్సయ్య జిల్లా కార్యదర్శి ధర్మారపు బిక్షపతి,మండల ప్రధాన కార్యదర్శి మూరరి శెట్టి అంజయ్య,కొడకండ్ల మండల టౌన్ అధ్యక్షులు మసురం రవిందర్, కొడకండ్ల మాజీ సర్పంచ్ పసునూరి మధుసూదన్, మాజీ ఎంపీటీసీ అందే యాకయ్య, కొడకండ మండల యూత్ అధ్యక్షులు దూది మేట్ల యాకేష్ యాదవ్, ఏఎంసి డైరెక్టర్లు బత్తుల వెంకన్న,వలబోజు రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు,బోమ్మెర బోయిన శివకుమార్ ,జంపాల శ్రీ నువాస్, మొదలవు కార్యకర్తలు పాల్గొన్నారు.




# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

పాలకుర్తి నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామిలు మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేస్తూ, ఏ ముఖ్యమంత్రి చేయని ,అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రజా శ్రేయస్సుకు నిరంతరం శ్రమిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏయంసి చైర్మెన్ మంజుల భాస్కర్,దేవస్థానం మాజీ చైర్మెన్ చిలువేరి కృష్ణ మూర్తి, మాజీ ఎంపిపి గడ్డం యాక సోమయ్య,కారుపోతుల శ్రీనివాస్,ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యాక్షులు జలగం కుమార్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు గాదెపాక భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు లావుడియా భాస్కర్ నాయక్,మండల కాంగ్రెస్ నాయకులు మోలుగురి యాకన్నా గౌడ్,పెనుగొండ రమేష్,పన్నీరు వెంకన్న, ఎడవెల్లి సోమ మల్లయ్య,నారబోయిన ఎల్లయ్య,ఎడవెల్లి ఫోటో వెంకన్న,గుడ్ల వెంకన్న, ఎయంసి డైరెక్టర్ గోనె అశోక్ రెడ్డి, మహిళ అధ్యక్షురాలు బండి పెల్లి మణెమ్మ, మైనర్టీ నాయకులు సలీం, కిషన్ నాయక్,దోతి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

- కాంగ్రెస్ ఐకమత్యం గల పార్టీ
- ప్రజాభిప్రాయం మేరకే పరిపాలన
- కార్యకర్తలే పార్టీకి బలమైన అండ
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్

ఆత్మకూరు నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య) : ఆత్మకూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, నాయకులు కేక్ కట్ చేసి, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కమలాపురం రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి. ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో సీఎం చూపుతున్న దూరదృష్టిని కొనియాడారు. ఎనుముల రేవంత్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ప్రజల సేవలో కొనసాగాలని ఆకాంక్షించారు. కాంగ్రెస్ ఐకమత్యం గల పార్టీ, ప్రజాభిప్రాయం మేరకే పరిపాలన కొనసాగుతుంది , కార్యకర్తలే పార్టీకి బలమైన అండ అని విపులీకరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ జెడ్పిటిసి కక్కెర్ల రాధిక రాజు, మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు , కంచ రవికుమార్ ,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మండల ప్రధాన కార్యదర్శి ఉడుత మహేందర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఏర్కొండ రవీందర్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్, కాంగ్రెస్ మండల సమన్వయ సభ్యులు ఎండి అబ్దుల్ గఫూర్, ముద్దం సాంబయ్య, బోరిగం స్వామి, మండల ప్రచార కార్యదర్శి అల్వాల రవి, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బయ్య కుమార్, లక్కర్స్ కుమార్, కౌడగాని ప్రసాద్ ,మాదాసి ఏలియా( బాబు), ముద్ధం కృష్ణంరాజు, పిఎసిఎస్ డైరెక్టర్ బూరా రాజేందర్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బుస్స శివ, కొమ్మినేని రాకేష్, ముదిగిరి లింగన్న, ఎగితే లింగన్న, పొనుగోటి సత్యనారాయణ, పొనుగోటి శ్రీనివాస్, వడ్డేపల్లి ప్రసాద్, గుండె బోయిన శ్యామ్, తాళ్ళ కిరణ్, జన్ను సాంబయ్య, మందా సుధాకర్, భయ్యా ఇసుక సాంబయ్య, భయ్యా నరేష్, ధర్మేందర్, మంగ రాజయ్య,పాల్గొన్నారు.



## చెప్పులు కుట్టే దేవయ్య కన్నుమూత



భీమదేవరపల్లి, నవంబర్ 08(మేజర్ న్యూస్ సూర్య) : భీమదేవరపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన చెప్పులు కుట్టే వృత్తి చివరి వారసుడైన పులి దేవయ్య (65) శనివారం అనారోగ్యంతో కన్నుమూశారు. గత 45 సంవత్సరాలుగా ఆయన ముల్కనూర్ గ్రామ అంబేద్కర్ చౌరస్తా వద్ద చెప్పులు కుట్టుతూ జీవనోపాధి పొందుతూ వచ్చారు. తన తండ్రి నుండి అందుకున్న ఈ కులవృత్తిని కొనసాగిస్తూ ముగ్గురు ఆడపిల్లలకు ఉన్నత విద్యనందించి వివాహాలు జరిపించడం ద్వారా ఆదర్శంగా నిలిచారు. పేదరికంలోనూ కృషి, నిజాయితీకి ప్రతీకగా నిలిచిన దేవయ్య మరణం స్థానికంగా విషాదాన్ని మిగిల్చింది. నేటి ఆధునిక సమాజంలో చెప్పులు కుట్టే వృత్తి క్రమంగా అంతరించిపోతున్న తరుణంలో ఆ వృత్తిని చివరి వరకు నిలబెట్టిన దేవయ్య మృతి సామాజిక వర్గాలను విచారంలో ముంచేసింది. ఆయనకు ప్రజా సంఘాల నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై నివాళులర్పించారు.

## కార్యకర్తల కుంటుంబాలకు అండగా ఉంటాను

### - మృతుల కుటుంబాలను పరామర్శించిన ఆత్మకూరు మాజీ పిఏసీ ఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్





ఆత్మకూరు నవంబరు 08, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు గ్రామానికి చెందిన నాగెల్లి ఆనందం మరియు తనుగుల ప్రభాకర్ మరణించిన విషయం తెలుసుకున్న ఆత్మకూర్ మాజీ పిఎసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ వారి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మీకు ఏ కష్టం వచ్చినా మేమున్నాము అని భరోసా ఇచ్చి వారికి ఒక్కొక్కరికి 25 కిలోల బియ్యాన్ని ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మాజీ సర్పంచ్ నాగెల్లీ సామేలు ,జన్ను సాంబయ్య, సంగే రాజు ,నాగేల్లి ఆంధ్రయ్య, జన్ను కోటి ,బరపట్ల అన్వేష్ ,నాగెల్లి స్వామి ఇందిరా కాలనీ పురుషుల పొదుపు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



డోర్నకల్ నవంబర్ 08: మేజర్ న్యూస్ (సూర్య) : డోర్నకల్ మండలం చాంప్లతండా కు చెందిన బానోత్ కోటేశ్వరరావు కోటి దంపతుల కుమార్తె దేవిక వెడ్స్ లోకేష్ నాయక్ ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వారి వెంట బిక్షంరెడ్డి,పాండునాయక్,విద్యాసాగర్ యశోధర్ జైన్, వీరన్న,సైదులుమోహన్,బాబు,గౌస్,సతీష్ తదితరులు పాల్గొన్నారు

# పదమూడు కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను తక్షణమే విడుదల చేయాలి

**– తెలంగాణ గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతు రాంమూర్తి**



మహబూబాబాద్ నవంబర్,08(మేజర్ న్యూస్(సూర్య): గీత వృత్తిదారులకు చెల్లించవలసిన రూ,13 కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు దొంతు రాంమూర్తి,కోశాధికారి నక్క నాగార్జున అన్నారు.శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో అడిషనల్ కలెక్టర్ కె అనిల్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత వృత్తిదారులకు చెల్లించవలసిన రూపాయలు 13 కోట్ల ఎక్స్ గ్రేషియా బకాయిలను ఈ ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, గీత వృత్తిలో ఉండి సభ్యత్వం గుర్తింపు కార్డు లేని గీత కార్మికులకు సభ్యత్వాలు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గీత వృత్తిదారులకు గీత వృత్తి పరికరాలు బైకులు మోపెడ్స్ ఇవ్వాలని కోరారు.రాష్ట్రంలో అన్ని జిల్లాలలో,మండల కేంద్రంలో నీర కేంద్రాలను ఏర్పాటు చేయాలని, జీవో 1/70అమలులో ఉన్న ఏజెన్సీ జిల్లాల్లో గీత వృత్తిదారులకు టి ఎఫ్ టి లు, సొసైటీలు మంజూరు చేసి వారికి ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు వర్తింప చేయాలని అన్నారు.అంతేకాకుండా సొసైటీలు, టిఎఫ్ టి లకు వన పెంపకానికి పది ఎకరాల భూమి కేటాయించాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన స్కిల్స్ యూనివర్సిటీలో గీత వృత్తిదారులకు గీత వృత్తి శిక్షణ పరిశోధన మరియు అభివృద్ధిపై శిక్షణ కోర్సులను ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తండ సతీష్ గౌడ్, మంగ వెంకన్న గౌడ్, రాసమల్ల పెద్ద వెంకన్న గౌడ్,రాస మల్ల వీరన్న గౌడ్,నక్క లచ్చయ్య,బొమ్మ కంటి ఎల్లయ్య గౌడ్,రాసమల్ల కృష్ణ గౌడ్,బసవ కొమరయ్య గౌడ్,అంబటి గోవర్ధన్ గౌడ్,పిట్టల ఉప్పలయ్య గౌడ్,నక్క ఉప్పలయ్య గౌడ్,నక్క భద్రయ్య గౌడ్,బొడ్డు నరసయ్య గౌడ్, బొమ్మగంటి వీరన్న,నున్నం పిచ్చయ్య గౌడ్, రాచమల్ల వెంకన్న గౌడ్, బొడ్డు అశోక్ గౌడ్ బొమ్మ కంటి రోషాలు గౌడ్,బొమ్మ కంటి వెంకన్న గౌడ్,బొమ్మ కంటి శ్రీను గౌడ్, జడుగల రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగమ జ్యోతిష్య పండితులకు బిరుదులతో సన్మానం





పాలకుర్తి నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) : పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ,దేవగిరి శ్యామ్ శర్మ లను కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి బిరుదులతో ఘనంగా సన్మానించారు.ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల జిల్లా కేంద్రం ఎస్ఎన్పి అగ్రహారంలో శ్రీ గంగా పర్వత వర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి శతాబ్ది మహోత్సవాలు ఈనెల 3 నుండి 7 వరకు ఐదు రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవాలలో మహా రుద్రాభిషేకం, కోటికుంకుమార్చన, శతచండీయాగం, మహాకుంభా భిషేకం వంటి శైవాగమ ఆచారాలు ఘనంగా సాగాయి.ఈ వేడుకలలో శ్రీ కాంచీ కామకోటి పీఠాధీశ్వరులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామి వారు స్వయంగా పాల్గొని యాగ ఆచార్యులుగా వ్యవహ రించిన ప్రముఖ ఆగమ జ్యోతిష్య పండితులు దేవగిరి సంతోష్ శర్మ కి "శైవాగమ విజ్ఞాన భాస్కర", శ్యామ్ శర్మ కి "శైవాగమ ధర్మాచరణ శ్రీకర" అనే గౌరవ బిరుదులను పీఠాధీశ్వరులు ప్రదానం చేశారు.

## ఘనంగా పెద్దమ్మ తల్లిప్రతిష్టాపన వేడుకలు

**– ముఖ్యఅతిథిగా హాజరైన మోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్**



నెల్లికుదురు నవంబర్8మేజర్ న్యూస్(సూర్య) ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.శనివారం మండల కేంద్రంలోనూతనంగా నిర్మింపబడిన పెద్దమ్మతల్లి ఆలయలంలోవిగ్రహ ప్రతిష్టాపన వేడుకలకు ముఖ్యఅతిథిగామోప రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్ హాజరై ప్రత్యేకపూజలు నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూపల్లె పల్లె నా ముదిరాజ్ బిడ్డలు పెద్దమ్మ తల్లి ఆలయాన్ని నిర్మించుకోవాలని, ముదిరాజుల కోసంగ్రామంలో సొసైటీ హాల్ ని నిర్మించుకోవాలని అన్నారు.రాబోయే ఎన్నికలలో ముదిరాజుల అభివృద్ధి కోసం ముదిరాజ్ యువతఎన్నికలలో ముందుండాలని అన్నారు. ముదిరాజులు ఐక్యంగా పోరాడితే మన అభివృద్ధి మనమే సాధించుకోవచ్చని అన్నారు.ముదిరాజుల అభివృద్ధి కోసం రాష్ట్ర కార్యదర్శిగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలోముదిరాజ్ సంఘం సొసైటీ అధ్యక్షులు కోలసోమయ్య, మండలఅధ్యక్షులు కుక్కలఐలయ్య, నెల్లికుదురు ముదిరాజ్ సంఘం నాయకులు నారబోయిన మల్లయ్య, దుస్స యాకయ్య, తోట సురేష్ పాల్గొన్నారు.

## ఓ నిరుపేద కుటుంబానికి అండగా బెస్ట్ ఫ్రెండ్ సొసైటీ



కొడకండ్ల,నవంబర్ 8మేజర్ న్యూస్ (సూర్య) : వెలిశాల గ్రామానికి చెందిన షేక్ యాకు పాషా, రేష్మ ల రెండు సంవత్సరాల చిన్న కుమారుడు బైక్ యాక్సిడెంట్ లో తీవ్రంగా గాయపడి, కాలు తొంటి వరకు విరిగింది. బాబు తల్లిదండ్రులు బండలు కొట్టి జీవనం సాగించే నిరుపేద కుటుంబానికి చెందినవారు. అకస్మాత్తుగా జరిగిన ఈ ప్రమాదం వల్ల కుటుంబం ఆర్థికంగా, మానసికంగా చాలా కుంగిపోయింది.వెలిశాల గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ గడ్డం సత్తయ్య కుమారుడు గడ్డం రాజీవ్బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ యూట్యూబ్ వీడియోలు చూసి "ఈ సంఘం ద్వారా తప్పకుండా ఏదో ఒక సహాయం అందుతుంది" అనే నమ్మకంతో, సొసైటీ అధ్యక్షులు శ్రీ పెద్దపూడి ప్రసన్న కుమార్ ని సంప్రదించారు.అధ్యక్షులు వెంటనే స్పందించి, ఆ చిన్నారి పరిస్థితి మరియు కుటుంబ పరిస్థితిని బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ వాట్సాప్ గ్రూప్ ద్వారా సభ్యులతో పంచుకున్నారు. ఈబి బిసమాచారం తెలిసిన వెంటనే మిత్రులు అందరూ ఏకమై మనస్ఫూర్తిగా స్పందించి, ఫోన్ పే ద్వారా తక్షణమే ?15,000 సేకరించారు. శనివారం బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ సభ్యులు వెలిశాల గ్రామానికి వెళ్లి వారికి 15000 ల ఆర్థిక సాయం అందజేసి, చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పి, ఆప్యాయంగా ఆదరించి, తమ మానవత్వాన్ని, సహృదయాన్ని,మరోసారి చాటుకున్నారు.ఈ స్ఫూర్తిదాయక కార్యక్రమం లో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ ఉపాధ్యక్షులు నర్మెట మమతా రాణి, ఎరుకలి రాజు,ఈసీ సభ్యులు చిలుసాని రవి రాపోలు వేణు, కార్యదర్శులు మార్గం శారద పసునూరి సురేష్,కార్యవర్గ సభ్యులు కొండ్రాతి నరేష్ మేడుదుల అశోక్ మరియు సొసైటీ సభ్యులు ఎంతో చురుకుగా పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అలాగే ఈ చిన్నారికి ఆర్థిక సహాయం అందించిన మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీ సీతారామ ఆలయంలో సుదర్శన హోమం





దంతాలపల్లి, నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలోని శ్రీ సీతారామ ఆలయంలో ఆలయ అర్చకులు వీరభద్రయ్య ఆధ్వర్యంలో సుదర్శన హోమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్తీక మాసంలో రుద్ర సుదర్శన హోమం శ్రేయస్కరం కావున గ్రామస్తులతో హోమాన్ని చేయించామని, హోమంలో పాల్గొనడానికి ఉదయం నుండి భక్తులు,గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని, హోమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించినట్లు అర్చకులు తెలిపారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు

## – ఘనంగా నిర్వహించిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొత్తగూడ నవంబర్ 08 (మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి,56 వ పుట్టినరోజు వేడుకలు కొత్తగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కేక్ కట్ చేసి కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కార్యకర్తలకు తినిపించారు.టపాకాయలు పేల్చి సీఎం రేవంత్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం



మండల పార్టీ అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ.. మన ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలకు పెద్దపీట వేస్తూ ఏ ముఖ్యమంత్రి చేయని సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ సమయపాలన పాటిస్తూ తెలంగాణ ప్రజల్లో రోజురోజుకు ఆదరణ పొందుతున్న వ్యక్తి అని బడుగు బలహీన వర్గాల యొక్క జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం సీఎం రేవంత్ రెడ్డి విజన్ ఏమిటో స్పష్టంగా కనిపిస్తుందనీ ఈ రెండు సంవత్సరాల కాలంలోనే పదేళ్లు కోల్పోయిన అభివృద్ధి సంక్షేమాలు ప్రజలకు చేరువవుతున్నాయన్నారు. వ్యవసాయం కు ప్రత్యేక ప్రాధాన్యత కల్పించి రుణమాఫీ చేసి దేశంలోనే మార్గదర్శకంగా నిలిచారని మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అన్నిరంగంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వడ్డీ లేని రుణాలు ఉచిత బస్సు సౌకర్యం వంటగ్యాసు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇల్లు ఉచిత విద్యుత్తు ను అత్యధికంగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని ఆరోగ్యశ్రీ పెంపు ఉచిత వైద్యం నిరుద్యోగులకు ఉద్యోగాలు మన ప్రజా ప్రభుత్వంలో ఇచ్చారు. ప్రతి నిరుపేద కుటుంబానికి రేషన్ కార్డులు అందించి కడుపునిండా పౌష్టికాహారం తినాలని సంకల్పంతో దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్నబియ్యం అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు. అందుకే మన రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలలో ప్రతి నిరుపేద కుటుంబానికి అందించి ప్రతి హృదయాల్లో కొలువై ఉన్న మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి భగవంతుని అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ రాష్ట్రానికి సుభిక్షంగా వారి సేవలు ప్రజలకు కలగాలని మనసార కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలుతెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలమెంట్ డైరెక్టర్ చల్ల నారాయణరెడ్డి, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర బోయిన మొగిలి, జిల్లా సీనియర్ నాయకులు వీరనేని వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భానోత్ రూప్ సింగ్, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్, మండల నాయకులు కర్ర జనార్దన్ రెడ్డి గుమ్మడి సమ్మయ్య, మల్లెల రణధీర్, రాజం సారంగం, వెలుదండి వేణు ,బోయినేని ప్రశాంత్ రెడ్డి, నోముల ప్రశాంత్ యాదవ్, ఉపేంద్ర చారి, కందులసందీప్,లక్ష్మీనారాయణ మల్లెల లక్ష్మణ్, బుర్క నరేందర్, బిక్షపతి, కే దాసు ప్రసాద్, యాదగిరి కిరణ్, సురేష్ ,వెంకన్న, శ్రీను, రమేష్, కుమార్, పాణి, జితేందర్, వెంకన్న, తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



దేవరుప్పుల నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం దేవరుప్పుల మండల కేంద్రంలోని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని, అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రికి భగవంతుడు గట్టి బలం, సంకల్పం అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు భూక్య సజ్జన్ నాయక్ సజ్జన్ సీనియర్ నాయకులు బోనగిరి యాకస్వామి మాజీ ఎంపీటీసీ మహమ్మద్ జాకీర్ హుస్సేన్ ఓడపెల్లి రవి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న బానోతు భాస్కర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బోడ యాకన్న భూక్య యాదన్ సోమన్న యువజన నాయకులు చింత నిఖిల్ పులిపంపుల సురేష్ దౌపాటి నరసయ్య బుర్ర ప్రభాకర్ మొగుళ్ళ హరీష్ రెడ్డిరాజుల యాకన్న నీలారపు మహేష్ నాతి పూర్ణ చందర్ లకావత్ సుధాకర్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలకు ఓరుగల్లు విద్యార్థులు



హసన్ పర్తి, నవంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య) : భారత్ వికాస్ పరిషత్ ఓరుగల్లు శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'భారత్ కో జానో' క్విజ్ పోటీల్లో జూనియర్స్ సీనియర్స్ విభాగంలోనూ ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవుతున్నట్లు బి.వి.పి కార్యదర్శి కే.సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. 9న ఆదివారం కూకట్పల్లిలోని పి.ఎన్.ఎం హైస్కూల్ ఆవరణలో ఇందిరా చంద్రశేఖర్ ఆడిటోరియంలో నిర్వహించే పోటీలకు గాను వరంగల్ శారదా హై స్కూల్ విద్యార్థులు జూనియర్ విభాగంలో నుంచి ఆర్.మహేంద్ర ఎనిమిదవ తరగతి, ఎండి.అయాన్ అలీ ఏడవ తరగతి అదేవిధంగా సీనియర్స్ విభాగం నుంచి పదవ తరగతి విద్యార్థులు ఆర్.విషభ, ఓ.శ్రీ వైష్ణవి పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఓరుగల్లు బి.వి.పి నుండి పాల్గొంటున్న విద్యార్థులకు అధ్యక్షుడు డి.సుధీర్ కుమార్, ఫైనాన్స్ కార్యదర్శి బి.వెంకట్ రెడ్డి,కన్వీనర్ వివేకానంద ప్రసాద్, బీసీ రామారావు, వెంకటరమణ, సంతోష్ రెడ్డి, జైపాల్ రెడ్డి అభినందనలు తెలిపారు.తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నందుకు గాను కరస్పాండెంట్ జి. సురేష్ హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

మహబూబాబాద్ నవంబర్,08మేజర్ న్యూస్(సూర్య) : రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు.శనివారం పట్టణ సిఐటియు జనరల్ బాడీ సమావేశం పులిగుజ్జి వెంకన్న అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 20 నెలలైనా కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందని,అంగన్వాడి, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ, కార్మికులు, ఐకెపివోలు,అనేక సమ్మెలు చేసిన కానీ కాలయాపన చేస్తున్నారని అన్నారు.అంతేకాకుండా బిల్డింగ్ రంగ కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామని చెప్పి కూడా ఇవ్వకుండానే ఆపారని, హమాలి కూలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి కూడా లేబర్ కార్డు ఇవ్వాలని,50 సంవత్సరాలు దాటిన ప్రతి కార్మికుడికి రూ,6వేలు పెన్షన్ ఇవ్వాలని,పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని,కనీస వేతన రూ,26 వేల రూపాయలు ఇవ్వాలని,సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సాక్షాత్ సుప్రీంకోర్టు చెప్పిన ఇప్పటివరకు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే పరిష్కరించాలని లేనియెడల రాబోయే కాలంలో సంఘటిత, అసంఘటిత,కార్మికులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన పోరాటం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు,సమ్మెట రాజమౌళి, కుమ్మరి కుంట్ల నాగన్న,పాక చంద్రశేఖర్, బిందు, కృష్ణవేణి,ఇమ్మడి పద్మ, వాసం దుర్గా,తోట శ్రీనివాస్,మల్లయ్య,గడ్డం ఎల్లయ్య, జనార్ధన్, కోటేశ్వరరావు,వెంకన్న,హేమ,సురేష్ పాల్గొన్నారు.



# పని హక్కులను కాపాడుకుందాం

- ఉపాధిని రక్షించుకుందాం
- ఉపాధి హామీ చట్టాన్ని కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం
- హామీని కొల్పోతున్న ఉపాధి కూలీలు
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్




హసన్‌పర్తి, నవంబర్ 8, మేజర్ న్యూస్ (సూర్య) : రాష్ట్రంలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఉపాధి హామీ పథకంలో పనుల కల్పన తగ్గడం వలన పేదలు వందల కోట్ల రూపాయలు నష్టపోతున్నారని హక్కుగా పొందాల్సిన ఉపాధి హామీని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడుగడుగున ఉల్లంఘిస్తూ, కాలరాస్తున్నాయని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో డిబిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో చుంచు రాజేందర్ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో 50 లక్షల కూలీలకు 12 కోట్ల కూలీ దినాలను ఇవ్వాల్సిన ప్రభుత్వం 6 కోట్ల పని దినాలను మాత్రమే ఇచ్చి మెట్టమెదటి సారిగా రాజ్యాంగ బద్దంగా కూలీలకు అందాల్సిన ఉపాధి హామీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుందన్నారు. 6 కోట్ల మంది కూలీలకు పనులు కల్పించి నిధులు విడుదలచేసి 100 రొజుల పనిని హక్కుగా కల్పించాలన్నారు. ఏప్రెల్ నుండి సెప్టెంబర్ వరకు ప్రభుత్వ లెక్కల ప్రకారమే తెలంగాణ రాష్ట్రంలో 40 శాతం పని దినాలు తగ్గాయన్నారు. ఉపాధి కూలీలకు అండగా ఉండాలని ఉపాధి హామీ చట్టాన్ని తిసుకవచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కుడా కూలీలకు ఇంత పెద్ద ఎత్తున కోత విదిస్తూ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వం మీదా కొట్లాడకుండా కూలీలకు జరిగే అన్యాయంలో కాంగ్రెస్ కుడా బాగస్వామ్యం కావడం బాధకలిగిస్తుందన్నారు. వెంటనే కూలీల తరుపున కేంద్ర ప్రభుత్వం మీదా కొట్లాడి కూలీలకు అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ,హసన్‌పర్తి మండల కార్యదర్శి అడేపు రమ,కమల,కిష్టాది రమ ,వినోద, సరోజన, అపర్ణ,రాజవీరు,కుమార్,సురేందర్, పాల్గొన్నారు.

# పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి మరమ్మతులు చేసి రంగులు వేయించండి

**- ఇప్ప శ్రీకాంత్**





కాజీపేట నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేట మండలం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 47 వ డివిజన్ లో గల రైల్వే కాలనీలో ఉన్న పండిత్ జవహర్లాల్ నెహ్రూ విగ్రహానికి మరమ్మతులు చేయించి చుట్టూ ములసిన పిచ్చి చెట్లను తొలగించి విగ్రహానికి మంచి రంగులు వేసి నవంబర్ 14న నెహ్రూ జన్మదిన నాటికి సిద్ధం చేయాలని దక్షిణ మధ్య రైల్వే కాజీపేట ఏడిఎన్ సంతోష్ కుమార్ రాజును మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ ఇప్ప శ్రీకాంత్. వీరి విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించిన ఎ. ఢీ. ఎన్ సంతోష్ కుమార్ రాజ్ రైల్వే ఏరియాలో ఉన్నటువంటి నెహ్రూ విగ్రహానికి మరమ్మతులు చేసి రంగులు వేయించి చుట్టుములచిన చెత్తను శుభ్రం చేయిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ తో పాటు 47 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మైసారపు సిరిల్ లారెన్స్, నీలం భానుచందర్, వెంపటి నాగ మహేష్, చిలువేరు మల్లికార్జున్, ఇమ్మడి రవి, ఎండి అలిం, కాళేశ్వరం వంశీ, బోనెల అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీఎం జన్మదిన వేడుకలు



కమలాపూర్ నవంబర్ 08 మేజర్ న్యూస్ సూర్య : కమలాపూర్ మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో సీఎం రేవంత్ రెడ్డి 57వ జన్మదిన వేడుకలను కమలాపూర్ మండల కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమలాపూర్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు శనిగరపు రమేష్ మాట్లాడుతూ జడ్పిటిసి స్థాయి నుండి 17 సంవత్సరాల కాలంలో ప్రతిపక్షాల నుండి ఎదురైన ఎన్నో అవమానాలను ఎన్నో దిక్కారాలను ఎదిరించి ముఖ్యమంత్రి స్థాయి వరకు ఎదిగిన నాయకుడు రేవంత్ రెడ్డి అని తెలిపారు. పేద బడుగు బలహీన వర్గాల జీవితాలు చదువు ద్వారా మాత్రమే మారుతాయి అని నమ్మి పేదవారికి కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించాలని యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, ప్రభుత్వ బడుల దశ దిశను మార్చే విధంగా చర్యలు తీసుకోవడం పట్ల వారి విజన్ ఏంటో స్పష్టంగా కనిపిస్తుందని అన్నారు. హైడ్రాతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించాడని కబ్జా చేయలంటేనే వెన్నులో వనుకుపుట్టేలా చేశారని కొనియాడారు. పేదల కోసం ఆరోగ్యశ్రీ సేవలను 5లక్షల నుండి 10 లక్షల రూపాయలకు పెంచి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించి పేదింటి పెద్ద కొడుకులా అండగా నిలిచారని పేర్కొన్నారు. గత సీఎం భారీ వర్షాలు కురిస్తే ప్రగతి భవన్ కే పరిమితం అయితే ఈనాటి సీఎం రేవంత్ రెడ్డి మోంథ తుఫాన్ కి నష్టం వాటిల్లిన జిల్లాలలో ఏరియల్ సర్వే చేసి ప్రజల వద్దకు వెళ్లి మాట్లాడి అండగా ఉంటానని భరోసా కల్పించారని అన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు చేసిన ప్రజల ఆశీస్సులతో మరో 10 ఏళ్లు సీఎం గా రేవంత్ రెడ్డి ఉండాలని ఆ భగవంతున్ని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు తడక శ్రీకాంత్,మాట్ల రమేష్,డాక్టర్ మౌట కుమారస్వామి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ యూత్ కాంగ్రెస్ మండల్ ప్రెసిడెంట్ పోడేటి బిక్షపతి,బొల్లం రాజిరెడ్డి, పరుశరాములు గౌడ్,గూడెపు మొగిలియ్య, కనుకరత్నం, చెరుపల్లి రాంచందర్, దర్మల శ్రీకాంత్,ఆడెపు శ్రీకాంత్, పైసా శరత్,చేరాల రోహిత్,గాలిబ్ నవీన్, మొగలిచర్ల శ్రీనివాస్, పుల్ల శోభన్,పుల్ల సుభాష్, రామస్వామి, నాగరాజు, యుగేందర్,పాక చంద్రమౌళి, శనిగరపు రోహిత్, పుల్ల సునీల్, సారంగపాణి, వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



నల్లబెల్లి ,నవంబర్ 8 మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్యాల తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, మండల ఉపాధ్యక్షులు పెంతల కొమురారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బేతి భరత్ , ఎస్టి సెల్ అధ్యక్షులు భుక్య భావుసింగ్ ,మాజీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ చరణ్ సింగ్, మండల కార్యదర్శి మామిండ్ల కొమురయ్యా ,మాజీ సర్పంచ్ ఎరుకల రవి , నాయకులు గద్దల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రిపోర్టర్ కుమారుడి వివాహ మహోత్సవం

## – నూతన దంపతులను ఆశీర్వదించిన రిపోర్టర్స్



ఆత్మకూరు నవంబరు 08, మేజర్ న్యూస్ (సూర్య): మానవ జీవితంలో అత్యంత శుభమైన ఘట్టం అయిన వివాహ బంధం శనివారం రోజు ఆత్మకూరు వాస్తవ్యులు లలిత– లక్ష్మణ్ కనిష్ట పుత్రుడు అఖిల్– లావణ్య ల ఆత్మకూరు మండలంలోని గూడపాడు సెంటర్లో గల ఎన్ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్లో హాజరై వివాహ వేడుకల్లో సందడి చేసిన రిపోర్టర్స్ మూడు ముళ్ల బంధంతో కొత్త జీవితాన్ని ప్రారంభించిన నవ దంపతులకు నిండు మనసుతో ఆశీర్వదిస్తూ, సుఖసంతోషాలతో నిండిన జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తు దీవించారు. ఈ వేడుకల్లో కోల రాజేందర్, సయ్యద్ వలి, అర్షం మధుసూదన్, పెరుమండ్ల శ్రీనివాస్ పాల్గొని నవ దంపతులను ఆశీర్వదించినారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఇనుగుర్తి విద్యార్థిని



ఇనుగుర్తి, నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య):ఇటీవల మహబూబాబాద్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన సాఫ్ట్ బాల్ సీనియర్ విభాగంలో బండారి నిహారిక ఎంపిక అయినట్లు సాఫ్ట్ బాల్ సెక్రటరీ ప్రేమ్ కుమార్ తెలియజేశారు.ఈనెల 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు జగిత్యాల జిల్లాలో జరగనున్న 12వ సీనియర్ ఇంటర్ జిల్లా ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నారు.సాఫ్ట్ బాల్ సీనియర్ విభాగంలో ఎంపికైన బండారి నిహారికను ప్రధానోపాధ్యాయురాలు జె.రూప రాణి,ఫిజికల్ డైరెక్టర్ తాళ్ళ ప్రణయ్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# ముల్కనూరులో సీఎం రేవంత్ బర్త్‌డే వేడుకలు



భీమదేవరపల్లి, నవంబర్ 08 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని ఘనంగా జరుపుకున్నారు. యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జక్కుల అనిల్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చేసి సీఎంకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ దేవస్థాన చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా, మహిళా కాంగ్రెస్ మండలాధ్యక్షురాలు చిదురాల స్వరూప, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ గణబోయిన కొమురయ్య, బీసీ సెల్ అధ్యక్షుడు పొన్నాల మురళి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జల రమేష్, సీనియర్ నాయకులు కొడకండ్ల సుదర్శన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, చిట్కూరి రామచంద్రం, గట్టు ప్రభాకర్, బొల్లంపల్లి షద్రక్, గోపాల్‌రావు, మండల మహేందర్, భాస్కర్, భాష, బాబు, సతీష్, యూత్ కాంగ్రెస్ నాయకులు బొల్లంపల్లి రాజు, ప్రశాంత్, నితిన్, సుశాంత్, చందు, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యువకులు



ఇనుగుర్తి నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): ప్రమాదవశాత్తు మరణించిన కోతికి ఇద్దరు యువకులు ఖననం చేసి మానవత్వం చాటుకున్న సంఘటన శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ప్రమాదవశాత్తు ఓ కోతి మరణించడంతో అటుగా ఆసుపత్రికి చికిత్స కోసం వచ్చిన భాను ప్రకాష్ అనే యువకుడు మరియు 108 సిబ్బంది ఎలమద్రి ప్రభాకర్ దాన్ని గమనించి ఆస్పత్రి ప్రాంగణంలోనే ఖననం చేసి మానవత్వం చాటుకున్నారు. ఈ విషయం తెలిసిన గ్రామస్తులు వారిని అభినందించారు.

# ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు



లింగాలఘణపురం నవంబర్ 8 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండల కేంద్రం నేలపోగుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంనందు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి బాణా సంచా కాలుస్తూ స్వీట్లు పంచిన కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి నేలపోగుల మాజీ ఎంపీటీసీ గుగ్గిల నర్సయ్య ఆధ్వర్యంలో సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ సభ్యులు యూత్ కాంగ్రెస్ సభ్యులు మాజీ ప్రజాప్రతి నిదులు అనుబంధ సంఘాల నాయకులు సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యజీవిత ఉపకరణాల దీర్ఘకాల మన్నికకు రాగి దోహదం

హనుమకొండ (సూర్య) న్యూస్ : ఒక ఇంట్లోకి అడుగుపెడితే, అందరికీ సుపరిచితమైన పరికరాలు కనిపిస్తాయి. సున్నితంగా తిరుగుతున్న సీలింగ్ ఫ్యాన్, మూలలో నడుస్తున్న ఫ్రిజ్, వారానికొకసారి పని కో సం సిద్ధంగా ఉన్న వాషింగ్ మెషీన్, లేదా వేడిని తట్టుకుంటూ ఉండే ఎయిర్ కండిషనర్...ఇవే ఆధునిక జీవితానికి వెన్నెముక. మనం వీటిపై ప్రతిరోజూ ఆధారపడతాం, కానీ వీటిలో కొన్ని ఎందుకు ఎక్కు వకాలం పనిచేస్తాయో..లేదా ఎందుకు త్వరగా చెడిపోతాయో అని మనం అరుదుగా ఆలోచిస్తాం. చాలా మంది వినియోగదారులు ధర ఆధారంగా ఇంట్లో వాడే విద్యుత్ ఉపకరణాలను ఎంచుకుంటారు. తక్కువ ధరలో ఉత్తమమైనదాన్ని తీసుకోవడం సహజమే. కానీ ఒక ఉపకారణ అసలు విలువ దాని ప్రారంభ ధరలో కాకుండా, అది ఎంతకాలం పనిచేస్తుందో, ఎంత విద్యుత్ వాడుతుందో, ఎంత తర చుగా దాన్ని మరమ్మతు చేయాల్సి వస్తుందో అనేదానిలో ఉంటుంది. మొదట చవకగా కనిపించే పరికరం, తరచుగా మరమ్మత్తుల వల్లో లేదా విద్యుత్ బిల్లు పెరిగినప్పుడు, అత్యంత ఖరీదైనదిగా మారిపో తుంది. ఈ యంత్రాల లోపల, వాటి పనితీరు, ఆయుష్షును నిర్ణ యించే ఒక దాగిన పదార్థం ఉంది. అదే రాగి, మనకు కనిపించకపో యినా, ఇది ఫ్యాన్లు, పంపులు, కంప్రెసర్లు నడిపే మోటార్లలో చుట్టు కుని ఉంటుంది. నిజానికి రాగి మన ఇళ్లలో నిశ్శబ్దంగా పని చేసే హీరోలాంటిదని చెప్పవచ్చు. అందువల్ల మన ప్రాంతంలో వేడి, తేమ వాతావరణంలో కూడా పరికరాలు సుస్థిరంగా పనిచేస్తాయి. యంత్రాలు ఎక్కువకాలం పనిచేస్తే, కుటుంబాలు వాటి మరమ్మతు లకూ, మార్పులకూ తక్కువ ఖర్చు చేస్తారు, అలాగే వ్యర్థాలు కూడా తక్కువగా చెత్తమైదానాల్లో చేరతాయి. పరికరాల దీర్ఘాయుష్షు కేవలం సౌకర్యం గురించే కాదు.. ఇది పర్యావరణంపై ప్రభావాన్ని కూడా తగ్గి స్తుందని చెప్పవచ్చు. ఎక్కువకాలం పనిచేసే యం త్రాలు ఎలక్ట్రానిక్ వ్యర్థాలను తగ్గిస్తాయి, కొత్త ముడిసరుకులపై డి మాండ్ను తగ్గి స్తాయి. వాటిని రీసైకిల్ చేసే సమయానికి, రాగి వంటి పదార్థాలు తమ నాణ్యత కోల్పోకుండా మళ్లీ వాడుకోవచ్చు. ఇది భారతదేశం వనరులను సమర్థంగా వినియోగించే సర్క్యులర్ ఆర్థిక వ్యవస్థ వైపు అడుగులు వేయడంలో సహాయపడుతుంది. కుటుంబాల కోసం, దీర్ఘ కాలం పనిచేసే ఉత్పత్తులను ఎంచుకోవడం అంటే తక్కువ దెబ్బతినే పరికరాలు, తక్కువ విద్యుత్ బిల్లు వస్తుంది.దేశ ప్రగతి కోసం, ఇది తక్కువ వ్యర్థాలు, వనరుల సమర్థవంతమైన వినియోగం, స్థిరమైన జీవన విధానం వైపు దృఢమైన అడుగు అని చెప్పవచ్చు.

# ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





హసన్పర్తి నవంబర్ 08 మేజర్ న్యూస్ (సూర్య) రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం హసన్పర్తి మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. 66 వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్ ఆధ్వర్యంలో హాసన్ పర్తి మండల కేంద్రంలో బర్త్ డేకేక్ కట్ చేసి, రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. నిరుపేదలకు పండ్ల పంపిణీ చేశారు. అనంతరం శ్రీ ఎర్రగట్టు వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆయురారోగ్యాలతో ఉంటూ, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 66 వ డివిజన్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, వీసం సురేందర్ రెడ్డి, ఎల్.ఐ.సీ వెంకన్న, ఆరెల్లి వెంకటస్వామి, జన్ను రవీందర్, పుల్ల రవీందర్, కోడెల మురళి, కనపర్తి రాజు, తాళ్ల మధు, పెద్దమ్మ నరసింహారావు, గరిగా రాజు, పెద్దమ్మ సురేష్, మూల తిరుపతి, పోతరాజు ప్రభాకర్, శీలం రమేష్,వేల్పుల సాంబయ్య, శీలం పృథ్వీరాజ్, వల్లాల గంగన్న, పల్లెపు ఆనుష,బోడ కిషోర్ ఎన్.టీ.ఆర్ మొగిలి,పుల్ల రమేష్, వాస్తు రవీందర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు మాజీ సర్పంచ్ పరామర్శ

## – తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసి ఆర్థిక సహాయం అందించిన ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు





ఆత్మకూరు నవంబర్ 08, మేజర్ న్యూస్ (సూర్య): శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొచ్చు రాజయ్య అనారోగ్యంతో అకాల మరణం చెందగా సమాచారం తెలుసుకున్న ఆత్మకూరు మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు మృతుడి పార్థివ దేహానికి పూలమాలవేసి దుఖసాగరంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి తమ ప్రగాఢ సంతాపాన్ని తెలిపి మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం రెండు వేల రూపాయలు అందజేశారు. కొద్దిరోజుల క్రితం మరణించడం నాగెల్లి ఆనందం కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అదే విధంగా తనుగుల ప్రభాకర్ ప్రైవేట్ టీచర్ అకాల మరణం చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి ప్రసాద్ ,సంగే రాజు ,జన్ను కోటి ,దెయ్యాల రమేష్ ,కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు బయ్యకుమార్, మంద బిక్షపతి ,చిన్న మంద బిక్షపతి ,జన్ను సాంబయ్య ,తాళ్ల కిరణ్ ,మంద సుధాకర్ ,మంద రవి ,గుండెబోయిన శ్యామ్ ,జన్నారపు కరుణాకర్ ,మైదం ప్రతాప్ ,తనుగుల నరేష్ ,బయ్యా నరేష్ తదితరులు పాల్గొన్నారు